# ప్రజల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

## గ్రేటర్ రాయలసీమ నేతలు ఆంజనేయులు, ఓబయ్య



కడప సిటి మేజర్ న్యూస్: ప్రజల భూములు అన్యాక్రాంత మైన నేపథ్యంలో బాదితుల పక్షాన ఉద్యమించాల్సిన బాధ్యత తమకు ఉందని గ్రేటర్ రాయలసీమ సంస్థ నాయకులు కారు ఆంజనేయులు, బందెల ఓబయ్య అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు అన్ని రంగాల్లో దళితులు ఉన్నారని అయితే తాము అవినీతి పైనే పోరాటం చేస్తున్నామని చెప్పారు కొంత మంది కులం సంఘం పేరుతో తమ పై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు వీరి వెనుక ఒక ప్రముఖ వామ పక్ష పార్టీ ముఖ్య నేత ఉన్నట్లు చెప్పారు తాము కూడా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమా ల్లోంచి వచ్చామని చెప్పారు బ్లాక్ మెయిల్ పద్ధతులకు స్వస్తి పలకాలని సూచించారు ప్రజల వైపు నుంచి మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు అన్ని ఆధారాలు తమ వద్ద కూడా ఉన్నాయని తెలిపారు అక్రమ రిజిస్ట్రేషన్‌లపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు జరిగిన అవినీతిపై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు దొంగేదొంగ దొంగ అన్నచందంగా భూకబ్జాదారులే తమపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని చెప్పారు ఈ సమస్య మాఫియా చేతుల్లోకి వెళ్ళిందని దీనిపై కలెక్టర్, ఎస్పీ, ముఖ్య మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని చెప్పారు ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర విద్యార్థి నాయకుడు డిఎం ఓబులేసు, షాజహాన్, సిద్దిక్ పాల్గొన్నారు.

# గ్యాస్ గీజర్ వాడుతున్నారా అయితే జాగ్రత్త పడాల్సిందే..!

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ : ప్రస్తుత కాలంలో చాలా మంది గ్యాస్ గీజర్ వాడుతుంటారు. వేడి నీళ్ల కోసం ఈ గీజర్ ఏర్పాటు చేసుకొని తక్కువ కరెంటు ఖర్చుతో ఈ గీజర్ సక్రమంగా వాడకపోతే ప్రాణానికే ముప్పు వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్యాస్ గీజర్‌ను వాడే వాళ్లు, బాత్రూంలో వెంటిలేషన్ పెద్దగా ఉండేటట్లు చూసుకోవాలని నిపుణులు తెలుపుతున్నారు. ఎందుకంటే గీజర్ నుండి విషపూరిత వాయువులు విడుదల యితే బయటికి వెళ్లిపోవడానికి వీలుగా ఉంటుందని తెలుపుతున్నారు.గ్యాస్ గీజర్ ను వెంటిలేషన్ లేని చోట ఏర్పాటు చేసుకోకూడదని, తగు జాగ్రత్తలు పాటించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్యాస్ గీజర్ను వాడేవారు బాత్రూం లో, ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పనిసరిగా ఉండేటట్టు చూసుకోవాలి, గ్యాస్ గీజర్లను కొనేవారు నాణ్యమైన వాటిని ఏర్పాటు చేసుకోవాలని నిపుణులు తెలుపుతున్నారు. మొత్తానికి గ్యాస్ గీజర్లు వాడేవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకుంటే మంచిది అని నిపుణులు తెలుపుతున్నారు.

## చంద్రబాబు నాయుడుని కలిసిన భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి కలిపారు. అనంతరం భూపేష్‌రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం, మునిసిపల్, మండల, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం వివిధ రకాల ప్రాజెక్టులు, పథకాలలో కేటాయించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని పేద, బడుగు, బల హీన వర్గాల అభివృద్ధికి పాటు పడటం జరుగుతుందని తెలిపారు. భూపెష్ రెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబపురం రమణారెడ్డి చంద్రబాబు నాయుడుని కలిశారు.

# భాకరాపేట సచివాలయంలో ఆధార్ క్యాంప్



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆధార్‌క్యాంప్ సెంటర్‌ను ఏర్పాటు చేయడమైనది సిద్ధవటం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు కొత్త ఆధార్‌కార్డు చేయడం జరుగుతుందని ఆధార్‌కార్డు ఫోన్‌నెంబర్ లింక్, ఫింగర్ ప్రిన్స్ అప్డేట్, ఆధార్ డేటాఫ్ బర్త్ చేయడం జరుగుతుందని, క్యాంపు శుక్ర, శనివారాల్లో ఉంటుం దని ఈ అవకాశాన్ని ప్రజలం దరూ సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, వీఆర్వో నాని, సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు పాల్గొన్నారు

# పత్తి పంటను పరిశీలించిన

## వ్యవసాయ అధికారి రమేష్



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని కామసముద్రం రైతు సేవ కేంద్రం పరిధిలోని రామాపురం గ్రామంలో ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రత్తి పంటను మం డల వ్యవసాయ అధికారి రమేష్ క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. వ్యవసాయధికారి రమేష్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రత్తిపంటలో యాజమాన్య చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రత్తి పంట ప్రస్తుతం 50 నుండి 60రోజుల దశలో ఉందని ఈ సమయంలో రసం పీల్చే తామర పురుగు ఉధృతి, పెనుబంకా ఉన్నట్లు గుర్తించారు. ఈ తామర పురుగు రసం పీల్చేయడం వల్ల ఆకుముడత వస్తుంది. దీని నివారణకు వేపానూనె 1500మి.లీ కలది 5మి.లీ నీటికి లేదా ఫిప్రోనిల్ 2మి.లీ నీటికి లేదా తాయోమితక్సన్ 0.2మి.లీ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పెను బంకా ఉధృతి గమినిచ్చినట్లయితే 5మి.లీ వేపాకషాయని లేదా పిప్రోనిల్ 2మి.లీ నీటికి లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. గులాబీ రంగు పురుగుముందు జాగ్రత్త చర్యగా ప్రత్తి పంటలో ఎకరాకు 4లింగాకర్షక బుట్టలు అమర్చడం ద్వారా మగపురుగును ఆకర్శించి తదుపరి సంతతిని నివారించవచ్చు. ఒకవేళ గులాబీ రంగు పురుగు ఉధృతి గమనించినట్లయితే లీటర్ నీటికి 5మి.లీ వేప నూనెను లేదా ప్రొఫైనోఫోస్ 2మి.లీ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో కామసముద్రం రైతు సేవ కేంద్రం ఇంచార్జి హరిత కుమారి, రైతులు పాల్గొన్నారు.

# ఇన్‌ఛార్జిని నియమించే వరకు ఏ నిర్ణయాలు తీసుకోవద్దు

## తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు



సిద్ధవటం మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాజంపేట ఇన్చార్జిని నియమించే వరకు మండల అధికారులు ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని అధిష్టానం నిర్ణయం మేరకు అధికారికంగా గ్రామ అభివృద్ధి జరిగేలా చొరవ చూపాలని సిద్ధవటం మండల టిడిపి నాయకులు తహసిల్దార్ మురాద్వావలికి శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ తాము చెప్పినట్లు ఈ విషయాలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అధికారులు చెప్పినట్లు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేసిన అనంతరం టిడిపి మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామనాయుడు మాట్లాడుతూ రేషన్ డీలర్ల విషయంలో ఈనెల రేషన్ పంపిణీ కార్యక్రమం యథా విధిగా పంపిణీ చేసి అనంతరం అధిష్టానం మేరకు డీలర్లను నిర్ణయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు జవహర్ భాష,సంజీవ్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ రెడ్డి,బాలి రెడ్డి,పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, డా.వీరభద్రుడు, సుబ్రహ్మణ్యం, జె.రాజేంద్ర ప్రసాద్, కాడే శ్రీనివాసులు నాయుడు,మామిళ్ళ శ్రీనివాసులు, ఎం.చంద్రశేఖర్ రెడ్డి, బొడిచర్ల శ్రీనివాసులు, వీరనాల రామచంద్ర, పిచ్చిరెడ్డి శేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, సుబ్బయ్య యాదవ్, మల్లికార్జున్ రెడ్డి, కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, విజయ్, సిద్దయ్య, మస్తాన్, పీవి సుబ్బారెడ్డి, వెలుగుపల్లి సుబ్బారెడ్డి టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కోర్సు ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కలికిరి మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాలిటెక్నిక్, కలికిరి నందు కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా ప్రవేశం పొందిన అనంతరం మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేయుటకుగాను సాంకేతిక విద్యాశాఖా డైరెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేసారని పాలిటెక్నిక్ కలికిరి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతితో పాటు పాలిసెట్ ఉత్తీర్ణతపొంది పాలిటెక్నిక్‌లో చేరదలుచుకున్న విద్యార్థులు ఈ నెల 30వ తేదీన సాయంత్రం 05 గంటల లోపు కార్యాలయం నందు దరఖాస్తు చేసుకుని 31వ తేదీన ఒరిజినల్ సెర్టిఫికెట్స్ తో ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరు కావాలని, వివరములకు 9505504200, 9966209000 ఈ నంబర్లకు సంప్రదించగలరని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హతగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలికిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# కొత్త ఆసుపత్రికి ప్రక్షాళన చేయండి




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలో మూడు నెలల క్రితం నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రిని దాదాపు 8కోట్ల రూపాయలతో నిర్మించిన విషయం విదతమే. ఈ నేపథ్యంలో దాదాపు 50 పడకల ఆసు పత్రిని మూసివేసి ఉండడం పట్ల రైల్వే కోడూరు ప్రజలు ఎందుకు నిర్మించారో, ఎందుకు వాడుకలేక తేవడం లేదో అర్థం కాని పరిస్థితిలలో కోడూరు ప్రజలు ఆలోచనలో ఉన్నారు. ముఖ్యంగా కోడూరు పంచాయతీ మేజర్ పంచాయతీగా ఉండడం ఈ పరిధిలోని 21 గ్రామపంచాయతీలలోనూ నిరుపేదలు ప్రభుత్వా సుపత్రికి వచ్చి పలు వైద్య సేవలను పొందుతున్నారు. అయితే అప్పటి ప్రభుత్వం దాదాపు 50 పడకల ఆసుపత్రిని నిర్మాణాలు చేపట్టి నిరుపయో గంగా తాళం వేసి ఉండడం గమనార్హం. అప్పటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అత్యంత మెరుగైన వైద్యం కోసం కోట్లాది రూపాయల వెచ్చించి నిర్మాణం చేపట్టి ఉన్నారని అయితే, ఎందుకు వేసిన తాళం వేసినట్టే ఉండడం ప్రజలలో ఒక అప నమ్మకాన్ని కలిగి ఉన్నారు. ముఖ్యంగా అత్యంత వైభవంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని వాడుకలోకి తెస్తే ఎంతోమంది రోగులు తిరుపతి చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ ప్రాంతంలోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయని కూడా ప్రజలు విశ్వాసంతో ఉన్నారు. అయితే ఇది ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా రూపానంద రెడ్డి తన సొంత నియోజకవర్గమైన రైల్వేకోడూరు పట్టణంలో నిరుపేదలకు చక్కటి వైద్య సేవలు అందజేయాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన విషయం విధితమే. అయితే ప్రస్తుతం ఈ ఆసుపత్రిని వాడుకలోకి తెచ్చి ప్రజా ఆరోగ్య సేవలను అందజేయాలని కూడా ముక్కా రూపానంద రెడ్డికి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని ఏరియాలలో ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించి చరిత్ర సృష్టించారు. చివరిగా రైల్వే కోడూరు నియోజకవర్గానికి తల మానికంగా నిర్మిం చిన ప్రజా వైద్యశాలను రానున్న వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలకు అణువుగా ఈ ప్రభుత్వ ఆసుపత్రిని వీలైనంత త్వరగా వాడుకలోకి తేవాలని రైల్వే కోడూరు పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యార్థులకు టెక్నాలజీ పై 'శిక్షా సప్తాహ్'




రాజంపేట, మేజర్ న్యూస్ విద్యార్థుల నైపుణ్యం పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల పని తీరును మెరుగుపరిచేందుకే శిక్షా సప్తాహ్ కార్యక్రమం చేపట్టామని ప్రధానోపాధ్యా యురాలు భారతి పేర్కొన్నారు. కొత్త బోయిన పల్లి ఎస్.జె. ఎస్.ఏం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టెక్నాలజీ జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల నమూనాల ప్రదర్శనలను పరిశీలించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. చిన్నారుల ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.యం.డి.షఫీ, యస్.శారదా, డి.శ్రీలత, పి.శివయ్య, పి.జనా ర్ధన్, దండు సుబ్బారెడ్డి, యస్.వి. రామరాజు, యన్. అమరావతి, ఏ. శివ ప్రసాద్,యస్.ప్రభాకర్ రావు, పి.యల్.యన్.వి. ప్రసాద్ రావు, పి.డి.యం. ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్, యం.రెడ్డి బాబు,బి. శేషగిరి, దార్ల శ్రీనివాసులు ఆచారి అభినందించారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు



రామాపురం మేజర్ న్యూస్: ఈవోపీఆర్డి ఉషా రాణి ఆదేశాల మేరకు మండలంలోని కసిరెడ్డిగారి పల్లి పంచాయతీలో సర్పంచ్ ధనలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ నాగమణి ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు శుక్రవారం నిర్వహించారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లి పంచాయతీలోని కొత్తపల్లి గ్రామంలో వీధుల్లో ఉన్న చెత్తాచెదారం. ఊరు అనుకోని ఉన్న దిబ్బలు. కంప చెట్లు తొలగించి. గుంతలు ఉండే చోట బ్లీచింగ్. సున్నం చల్లించారు. కొత్త పల్లి నుంచి గువ్వల చెరువు వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న కంప పొదలను పిచ్చిముక్కలను తొలగించారు. గువ్వల చెరువు పై భాగంలో నుంచి నాయుని చెరువుకు వచ్చే సప్లై ఛానల్‌లోఉన్న కంప పొదలను జెసిబి సహా యముతో తొలగించి కూలీలతో పనులు చేపట్టి వాటిని తొలగించారు గ్రామం లో అన్ని పల్లెల్లో కూడా ఈ విధంగా పారిశుధ్య పనులు చేపడతామన్నారు. కార్యక్రమం లో తిమ్మారెడ్డి రమేష్. రమణ రాజా శ్రీరాములు భాస్కం పాల్గొన్నారు.

## తెల్లదోమను నివారణకు చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ పత్తి పంటను ఆశించే తెల్ల దోమలను నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవ సాయ అధికారి నాగేశ్వరరావు రైతులకు సూచించారు. శుక్రవారం చింతకొమ్మదిన్నె మండలంలోని రసూల్ పల్లి రైతు సేవా కేంద్ర పరిధిలో పి లక్ష్మిరెడ్డి రైతు పత్తి పంటను జిల్లా వ్యవ సాయ అధికారి అయిన ఏ నాగేశ్వరరావు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిపంటలో తెల్లదోమ మెగ్నీషియం లోపా లను గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. దానికి నివారణ చర్యలు తెల్ల దోమకు పసుపు రంగు జిగురు ఆటలను ఎకరానికి ఎనిమిది నుంచి పది పెట్టుకోవాలని మరియు ఇమిడా క్లోపేడ్ మందును 0.4 మిల్లి 1 లీటరు నీటికి లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి చికారే చేయా లని తెలియజేశారు. మెగ్నీషియం లోపానికి మెగ్నీషియం సల్ఫేట్ 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనిరైతులకు తెలిపారు. పత్తి పంటను ఆశించే పురుగులను క్రమబద్ధీకరించేందుకు ప్రతి పంటలో అక్కడక్కడ కొన్ని పక్షి స్తావరాలు ఏర్పాటు చేయాలని సూచించారు ఇందులో భాగంగా ఏపీసీన్ఫ్ వారు వేప కషాయం తయారు చేయు విధానన్నే రైతులకు తెలియజేశారు. తదుపరి జిల్లా వ్యవసాయ అధికారి పసుపు పంటను పరిశీలించి పసుపు పంటలో ఉన్న తెగులుకు సస్యరక్షణ చర్యలో భాగంగా సాఫ్ అనే మందును లేదా బ్లైటాక్స్ మందును 19:19:19 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచి కారి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కేఈశ్వర్ రెడ్డి, రైతు సేవ కేంద్రం, పకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్‌దివస్ సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ



రాజంపేట, మేజర్ న్యూస్ గాంధీ విగ్రహం కూడలి నందు బిజెపి ఆధ్వర్యం లో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కోవత్తులతో యుద్ధంలో అమరులైన వీరు లకు ఘనంగా నివాళులర్పించడం జరి గింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ కాశ్మీర్ ను ఆక్రమించుకోవాలనే కుట్రతో పాకిస్తాన్ సైన్యం చేసిన దురాక్రమణను 1999 జూలై 26న భారత సైన్యం "ఆపరేషన్ విజయ్" పేరుతో తిప్పికొట్టింది. పాకిస్తాన్ సైన్యంపై భారత సైన్యం సాధించిన విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివాస్‌ను జరుపు కుంటారు. మంచు పర్వతాల్లో 60 రోజుల పాటు జరిగిన యుద్ధంలో ప్రత్యర్థు లతో హెూరాహెూరీగా తలపడి అమరులైన 527 మంది జవాన్లకు ఘన నివాళి అర్పిస్తున్నాం. కార్గిల్ విజయ్ దివస్ చారిత్రాత్మక ఘట్టం. మన సైనికు ల ధైర్యసాహసాలు, త్యాగం అజరామరం. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతి నిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరి ప్రసాద్ బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బీజేవైఎం మండల అధ్యక్షు లు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి సీనియర్ నాయకులు రమణ, ర్టిస్టు చంద్ర పాపయ్య నాయుడు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం ఘటనపై అపోహాలు సబబు కాదు

### – వైకాపా రాష్ట్ర కార్యదర్శి బి.నరేష్ కుమార్ రెడ్డి హితవు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం రికార్డుల దగ్ధ మైన ఘటనలో అపోహలు సృష్టిస్తు న్నారని వైకాపా రాష్ట్ర కార్యదర్శి బి.నరేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గురువారం రాత్రి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రమాదంలో వైకాపా హస్తం ఉందని చెప్పడం సబబు కాద న్నారు. ఏవైనా ఆరోపణలు చేసేటప్పుడు వాస్తవాలు గ్రహించాలన్నారు. ఏదైతే ప్రమాదం జరిగిందో దానిపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిం చింద న్నారు. ఇది ప్రమాదమా లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా కాల్చివేశారా అనే విషయాలు విచారణలో తేలుతాయని ఆయన వెల్లడించారు. పనిపట్టుకొని మాజీ మంత్రి పెద్దిరెడ్డి, వైసీపీ నాయకులకు ఈ ఘటనలో ప్రమేయం ఉందని విష ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, సలీం తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయం దేశచరిత్రలో అపూర్వ ఘట్టం

### విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదన పల్లి పట్టణం, సొసైటీ కాలనీ నందు విజయభారతి పాఠశాలలో శుక్రవారం కార్గిల్ విజయ దివాస్ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. యుద్ధంలో విజయం సాధించిన భారత సైనికు లకు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు,బీజేవైఎం రాష్ట్ర నాయకుడు బండి ఆనంద్, గుడ్‌విల్ కంప్యూటర్స్ వ్యవస్థాపకుడు అజయ్, విద్యార్థులు, ఉపాధ్యా యులు శుభాకాంక్షలు తెలిపారు. కార్గిల్‌పోరులో అసువులు బాసిన సైనికుల కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాం డెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ కార్గిల్ ప్రాంతం లోని టైగర్ హిల్స్ ని పాకిస్తాన్ దురాక్రమణ నుండి కాపాడడంలో భాగంగా తమ అసువులు బాసిన అమర వీరుల త్యాగం అజరామరమని కొనియాడారు. తద్వారా భారతదేశం సత్తాను ప్రపంచానికిచాటారని కీర్తించారు. విద్యార్థులు చిన్నతనం నుండే దేశభక్తిని పెంపొందించుకోవాలని, దేశ రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సైనికుల ను గౌరవించాలని సూచించారు.

## మిట్స్ కళాశాలలో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్,మిట్స్ నేష నల్ క్యాడెట్ కార్ప్స్ (యన్.సి.సి) ఎన్.ఎన్.ఎస్ వారు "కార్గిల్ విజ య్ దివాస్"ను శుక్రవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా కళాశాల అడ్వైజర్ ఆర్ అండ్ డి డాక్టర్ తులసీ రామ్ నాయుడు మాట్లాడుతూ మే-జులై 1999లో కార్గిల్ డిస్టిక్, కాశ్మీర్‌లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన నాలుగో భీకర సంగ్రామంలో పాకిస్థాన్ ఆక్రమించు కున్న టైగర్ హిల్స్ ను స్వాధీనపరుచుకొని భారత దేశఔన్యత్యాన్ని దేశం కీర్తి పతాకాన్ని ఎగరవేసి ప్రపంచ దేశాలకు భారత దేశ సైనిక సత్తాను తెలియజేసిన భారత త్రివిధ దళాలకు శిరస్సు వంచి నమస్కరించారు. ఎన్‌సిసి క్యాడెట్స్‌కు కార్గిల్ యుద్ధం జరగడానికి కారణాలు తదనంతర పరిస్థితలను వివరించుతూ అందులో వీరోచితంగా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి దేశ సమ్యగ్రత˘ను కాపాడిన కెప్టెన్ విక్రమ్ బాత్రా సేవలను కొనియాడుతూ భారత సైన్యంలో అత్యున్నత పురస్కారమైన పరమవీరచక్ర గ్రహీతగా అభినం దించారు. కార్య క్రమంలో భారతదేశానికి తమ ప్రాణాలని సైతం అర్పించిన యుద్ధవీరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ ఎన్.నవీన్ కుమార్,ఎన్.ఎన్.ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

## తాళ్లపాకలో శివకేశవులకు వేడుకగా పుష్పయాగం





రాజంపేట,మేజర్ న్యూస్ తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలమైన తాళ్లపాక గ్రామంలో సిద్ధేశ్వర, చెన్నకేశవ స్వామి వార్లకు జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైన శుక్రవారం సాయంత్రం జరిగిన పుష్పయాగం ఎంతో వేడుకగా సాగింది. తిరుమల తిరుపతి దేవస్థానములు వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంపెంగ, సన్నజాజి, ఎర్ర గన్నేరు, నందివర్ధనం, కాగడాలు, తులసి తదితరాలను తెప్పించి కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామికి, శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామికి అర్చ కులు భక్తవత్సలం, నరేష్ కుమార్, మనోజ్ కుమార్, రఘునందన్, వేద పండితులు విఘ్నేష్ కుమార్, కృష్ణమూర్తి అత్యంత వైభవంగా పుష్పయాగాన్ని నిర్వహించారు. ఒంటిమిట్ట దేవాలయాల సమూహ పర్య వేక్షణాధికారి వై. హనుమంతయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ బాలాజీ, గురుస్వామి యాదవ్, వినోద్‌కుమార్, విజిలెన్స్ ఇంచార్జ్ గంగు లయ్య, గ్రామసర్పంచ్ గౌరీ శంకర్, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మా చార్యులు గంగనపల్లి వెంకటరమణ, అధికసంఖ్యలో గ్రామస్తులు మహిళలు కార్యక్రమాన్ని తిలకించి ఆనందోత్సాహాలతో పులకించారు.

## పరిసరాలను పరిశుభ్రతకు కృషి చేయాలి



కడప వైవీయూ (మేజర్ న్యూస్) యోగి వేమన విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కడప నగరంలోని పాత బస్టాండ్‌లో సాముహిక పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. జాతీయ సేవాసంస్థ, సమన్వయ కర్త డా ఎన్.వెంకట్రా మిరెడ్డి ఆద్వర్యంలో ప్రభుత్వ జానియర్ కళాశాల 200 మంది విద్యార్థులు ప్లాస్టిక్ వస్తువులను, చెత్త, వ్యర్థ పదా ర్థాల ను సేకరించారు. సంచులలో 400 కిలోల వ్యర్థాలు (ప్లాస్టిక్, చిత్తుకా గితాలు) సేకరించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రాంతీయ సంచాల కుల కార్యాలయ ప్రతినిధి సంజయ్ ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఎన్.ఎస్.ఎస్ ఆద్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ సూర్యరావు ఎన్ ఎస్‌ఎస్ పీవోలు గోవింద రెడ్డి, షకీల బేగం, రాజారావు వారి వాలం టీర్లతో కలిసి పరిశు భ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిఏఓ ఆదేశాలు పాటించకపోతే చర్యలు

### ఎంఏఓ రామకృష్ణ



గోపవరం మేజర్ న్యూస్ : గోపవరం అట్లూరుమండల వ్యవ సాయ అధికారి రామక్రిష్ణ వ్యవ సాయ విస్తరణ అధికారులకు, గ్రామ వ్యవసాయ అధికారులకు అట్లూర్ మండల రైతు భరోసా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు అందుబాటులో కచ్చితంగా ఉండాలి, అలాగే వర్షాలు పడుతుందటంతో రైతులు ఇబ్బందికి గురి కాకుండా సలహాలు సూచనలు ఇవ్వండి మీకు తెలియని యెడల నాకు తెలియజేయండి ఎందుకం టే మనం ఉండడమే రైతుల కోసం కాబట్టి గుర్తు పెట్టుకొని అందరు భాద్యత గా వ్యవహారించాలి, పిఎం కిసాన్ ఫిసికల్ వెరిఫికేషన్, సాయిల్ సాంపిల్స్ రేపటిలోపల కంప్లీట్ చేయక ఫోతే మీరే ఇబ్బంది పడతారు అని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణఅధికారి విజయ్ కుమార్, ఓబయ్య, గ్రామ వ్యవసాయ అధికారులు అరుణ, సునీత, సందీప్, రామా మెహన్ రెడ్డి, అనూష, సందీప్, సుబ్బయ్య, బాదుల్ల పాల్గొన్నారు.

## రైతు బజార్‌ను వినియోగంలోకి తెస్తాం

### మార్కెటింగ్ అసిస్టెంట్ జిల్లా డైరెక్టర్ ఆజాద్



వేంపల్లె మేజర్ న్యూస్: వచ్చే నెల ఆగస్టు 6 నుంచి రైతు బజార్ ను వినియోగంలోకి తెస్తామని మార్కెటింగ్ అసిస్టెంట్ జిల్లా డైరె క్టర్ ఆజాద్ పేర్కొన్నారు. శుక్ర వారం పట్టణంలోని రైతు బజార్ కేంద్ర వద్ద రైతులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు మండలాలకు కేంద్ర భింధువైన వేంపల్లెలో రూ. 1.20 కోట్ల వ్యయంతో రైతు బజార్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించినట్లు వెల్లడించారు. రైతులు పండించిన పంటలను నేరుగా విక్రయించేందుకు రైతు బజార్‌ను ఏర్పాటు చేశారని, రైతులు వినియోగించు కోవాలని కోరారు. మొత్తం 44 స్టాల్స్, 8 రూములు ఉన్నాయని, మరిన్ని వివరాలకు రైతు బజార్ ఎస్టేట్ అధికారిణి రుచితను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రెడ్డయ్య, గ్రామ పంచాయతీ ఈఓ సుబ్బా రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, బిజెపి నేత గాలి హరిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓగా బీరం శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు



వేముల మేజర్ న్యూస్: వేము ల మండలం నూతన ఎంపిడిఓగా బీరం శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ జిల్లా పరిషత్‌కి ట్రాన్సఫర్ కావడంతో ఆయన స్థానంలో విజయవాడ తాడేపల్లి కమిషనరేట్ నుంచి డైరెక్ట్ పోస్టింగ్‌లో భాగంగా ఇక్కడికి రావడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు సమయపాలన తప్పకుండా పాటించాలని అన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని చూసించారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చూస్తాం అన్నారు. అంతక ముందు వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల ఎంపీపీ భర్త చల్లా వెంకట నారాయణ, కోఆప్షన్ మండి మా పీరా ఎంపిడిఓను కలిసి అభినందించారు. అనంతరం మండలంలోని పంచా యతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

# చౌడేశ్వరి దేవి అమ్మవారికి చీరా - సారే కార్యక్రమం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలోని నాగుల కట్టల వీధిలో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో కొలువైన చౌడేశ్వరి దేవి అమ్మవారికి శుక్రవారం శ్రీ చౌడేశ్వరి దేవి యువజన సేవా సంఘం ఆధ్వ ర్యంలో వేలాది మంది మహిళా భక్తులు చీర - సారే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ చీర సారె కార్యక్రమంలో పసుపు కుంకుమ, పూలు, రెండు రకాల విత్తనం పండ్లు, 3 రకాల స్వీట్లు, చీర, గాజులు, సెంటు బాటిల్, వడి బియ్యం సామాగ్రి, గోరింటాకు తదితర వస్తువులతో అమ్మవారికి చీర -సారే ముడుపు తయారు చేసుకుని తలపై ఎత్తుకొని జమ్మలమడుగు పట్టణంలోని పుర వీధు లలో భక్తాదులంతా కోలాటం, చెక్కభజనలతో నాట్యం చేస్తూ, డోలు వాయి ద్యాలతో ఊరేగింపు నిర్వహించి చౌడేశ్వరి అమ్మవారి దేవాలయానికి చేరుకొ న్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల తీసుకువచ్చిన చీరా- సారె ముడుపులను అమ్మవారికి అంద జేశారు. అనంతరం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో చౌడేశ్వరి దేవి అమ్మవారి భక్తులు, మహిళా భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్ కలెక్టరేట్ ఫైళ్ళ దగ్ధం కేసు విచారణ వేగవంతం

**జిల్లాలో 2.16లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్ అయ్యాయి..**
**కొంతమంది కార్యాలయ సిబ్బందిపై అనుమానాలు..**
**ఏడు మందిని విచారిస్తున్నాం**
**మంటల్లో దగ్ధమైన ఫైళ్లను రికవరీ చేస్తాం..**
**ఫోరెన్సిక్ నివేదిక తర్వాత దోషులను పట్టుకుంటాం..**
**రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియా...**

మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో ఆదివారం జరిగిన ఫైళ్ళ దగ్ధం కేసులో విచారణ కొనసాగుతోంది.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2.16 లక్షల యకరాలు ఫ్రీజ్ అయ్యాయని రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియా తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం భూ బాధితుల నుంచి రెండవ రోజు సిసోడియా అర్జీలను స్వీకరించి సబ్ కలెక్టర్ కు అందజేశారు. బాధితుల అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సబ్ కలెక్టరేట్ లో ఫైళ్ల దగ్ధం కేసులో కొంతమంది కార్యాలయ సిబ్బంది పై అనుమానం ఉందన్నారు. వీరిపై శాఖా పరమైన చర్యలు తీసుకుని సస్పెన్షన్ చేయాల్సి వస్తుందన్నారు. మరి కొంద రిని అరెస్టుచేసే అవకాశం ఉందన్నారు. భూ కుంభకోణాల్లో ఎక్కువుగా ప్రమే యం ఉన్న రైస్ మిల్ మాధవరెడ్డి పరారీలో ఉన్నాడని, అతని కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాల పరిధిలో గత 20 ఏళ్లుగా 2.16 లక్షల ఎకరాలు ఫ్రీ హోల్డ్ అయ్యాయని, అందులో 4,400 ఎకరాలు రిజిస్ట్రేషన్ కూడా జరిగిపోయినట్లు తెలిపారు. పూర్తి స్థాయి లో నివేదికలు తెప్పించుకొని వాటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సిన చర్యలు చేపడతామన్నారు. కార్యాలయం లో సుమారు 2,400 ఫైళ్లు దగ్ధమైనట్లు గుర్తించామని వాటిని రికవరీ చేస్తామన్నారు. తన వద్దకు వచ్చిన అర్జీలను పరిశీలించగా.. దౌర్జన్యంగా ఆక్రమించుకున్న భూములు, డీకేటి భూముల రిజిస్ట్రేషన్లు వంటివి వచ్చాయని వాటిని సెక్షన్ 145 ప్రకారం బాధితులకు అప్పగించే ప్రయత్నం చేస్తామన్నారు. ఇంకా ఎవరైనా దౌర్జన్యాలకు దిగితే పోలీస్ ప్రొటెక్షన్ కూడా కల్పిస్తామన్నారు. కోర్టులో ఉన్న భూ కేసులను కోర్టు పరిధిలోనే న్యాయం జరుగు తుందని తెలిపారు. గురువారం ఒక్కరోజే తమకు 400అర్జీలు వచ్చాయని వాటిలో ప్రతి ఒక్క అర్జని పరిశీలించి ఖచ్చితంగా బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఇక ఫైళ్ళ దగ్ధం కేసులో ఫోరెన్సిక్ నివే దిక అనంతరం కెమికల్ ఉపయోగించడం వల్ల అంత మంటలు వచ్చాయా.. మరే రకమైన ద్రవ పదార్థాలు వాడారా అన్న నిజానిజాలు తెలుస్తాయని, ఆ తరువాతనే దోషులను అరెస్ట్ చేస్తామన్నారు. ఇప్పటికే ఏడు మందిని అదుపులోకి తీసుకుని పలు కోణాల్లో విచారిస్తున్నా మన్నారు. నాలుగు పోలీసు బృందాలు అదే పనిలో ఉన్నట్లు చెప్పారు.

# విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం




రాజంపేట, మేజర్ న్యూస్: స్థానిక అన్నమాచార్య యూనివర్సిటీలో నేడు అనగా శుక్రవారం 2024-25 విద్యాసంవత్సరానికి గాను బీటెక్ మొదటి సంవత్సరంలో ప్రవేశంపొందిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఓరియం టేషన్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, చైర్మన్ వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ప్రోఛాన్సలర్ చొప్పా అభిషేక్ రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వీ నారాయణ, ఆర్.అండ్. డీ డీన్ డాక్టర్ ఎన్ శివరామిరెడ్డి, డీన్ స్టూడెంట్స్ అఫైర్ డాక్టర్ ఎం సుబ్బారావులు తెలియజేశారు. శుక్రవారం ఉద యం సిఎస్ఈ, ఏఐడీఎస్, ఏఐఎంఎల్, సిఎస్ఈ(ఏఐ), సిఎస్ఈ (ఏఐఎం ఎల్), సిఎస్ఈ(డిఎస్), సిఎస్ఈ(ఐఓటి) విభాగాలకు ఓరియంటేషన్ ప్రోగ్రా మ్ నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులకు ఇంజనీరింగ్ విద్యలోని పలు అంశాలపై అవగా హన కల్పించడంతోపాటు సిలబస్ గురించి, క్రమశిక్షణ, పలు అంశాలపై అవ గాహన కల్పించారు. యూనివర్సిటీ ఛాన్స్ లర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి మాట్లా డుతూ మాపై నమ్మకం ఉంచి తమ యూనివర్సిటీని ఎంచుకున్నందుకు కృతజ్ఞ తలు తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరో హించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్స్, వివిధ విభాగాల హెచ్ఓ డీలు, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాఫిర్యాదులను పట్టించుకోని అంగళ్ళు ఇన్‌చార్జి కార్యదర్శి

## రహస్యంగా వేలంపాటల నిర్వహణ



కురబలకోట,మేజర్‌న్యూస్ : అంగళ్ళు ఇన్‌చార్జి కార్యదర్శి శేషగిరి కుమా ర్ ప్రజలు ఎ పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రామప్రజలు దుయ్య పట్టారు. నిభందనల ప్రకారం కాకుండా తాను అనుకున్నదే చేస్తా నని ప్రజలతో నిష్ఠూరంగా మాట్లాడుతు న్నాడని అంటున్నారు.అంగళ్ళు గొర్రెలసంత, వారపు సంతలలో గేట్లను అధికంగా వసూలు చేస్తున్నారని నిబంధనల ప్రకారం తీసుకో వాల్సిన దానికంటే రెండింతలు అధికంగా వసూలుచేస్తున్నారు.దీనిపై మండల సమా వేశంలోనే కార్యదర్శిని నిలదీసినా పట్టించు కోవడం లేదని అంటున్నారు.పిర్యాదు చేసి 15 రోజులు కావస్తున్నా ఇంతవరకూ ఎటు వంటి చర్యలూ తీసుకోకపోవదానికి కారణం కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్లేనని అంటు న్నారు. అంగళ్ళు గొర్రెల సంతనందు గొర్రెలకు ఒకదానికి రూ.15 తీసుకో వాల్సి ఉండగా రూ.40 వసూలుచేస్తున్నారు. దీనివెనుక కార్యదర్శికి కాక ఎం.పి.డి.ఓ,డి.ఎల్.పి.ఓ లకు కాంట్రాక్టర్లద్వారా మామ్మూళ్లు ముట్టుతు న్నాయంటున్నారు.అంతలేకపోతే ప్రజలసమక్షంలో నిర్వహించాల్సిన వేలం పాటలు రహస్యంగా ఎందుకు నిర్వహించడం ఏమిటని ప్రశ్ని స్తున్నారు. అదేమిటని ప్రశ్నించేవారిపై పంచాయతీ కార్యదర్శి బ్లాక్ మైల్ చేస్తున్నారా అంటూ ఎదురు తిరగడం ఏమిటని వాపోతున్నారు. ప్రజలసొమ్మును లక్షలకు లక్షలు దోచుకుంటున్నా కాంట్రాక్టర్లపై చర్యలు ఎందుకు తీసుకోలేదని కార్యదర్శి,ఎం.పి.డి.ఓ,డి.ఎల్.పి.ఓ ల పై కలెక్టర్,మంత్రికి పిర్యాదు చేస్తు న్నట్లు తెలిపారు.ప్రజలు ఏసమస్య అడిగినా వ్యంగ్యంగా సమాధానంచెప్తూ ప్రజలను అవహేళన చేస్తున్నారని పలువురు అంటున్నారు ప్రజాసమస్యలపై వచ్చే ప్రజలను వారి సమస్యలను అడిగితెలుసుకొని పరిస్కారానికి చొరవచూ పాల్సిన అధికారి వ్యంగ్యంగా సమాధానం చెప్పడమేంటని పలువురు ప్రశ్నిస్తు న్నారు.ఏది ఏమైనా అంగళ్ళు కార్యదర్శి తీరు మార్చుకోకుంటే ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.నిషేదిత భూముల్లోకూడా అప్రూవల్ ఇచ్చి అధికమొత్తంలో మామూళ్లు దండుకున్నట్లు విమర్శలు ఉన్నాయి.ఏది ఏమైనా పైఅధికారుల ఇతనిపై విచారణ జరిపితే మరిన్ని అవకతవకలు బయట పడనున్నాయని పలువురు తెలుపుతున్నారు.

# పట్టణంలో ఎక్కడ అపరిశుభ్రత ఉండరాదు

## మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ అపరిశుభ్రత ఉండరాదని నిత్యం పారిశుధ్య కార్మికులు ఎక్కడికక్కడ పారిశుద్ధ పనులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రామిరెడ్డి పల్లె మో, పెద్ద పసుపుల మోటు, బ్యాంకు కాలనీ, ప్రొద్దుటూరు రోడ్డు తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులు స్వయంగా వెళ్లి మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారుల్లోని భారీ డ్రైనేజీ కాలువల్లో పూడిక లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే పట్టణంలోని అన్ని వార్డులలో డ్రైనేజీ కాలువలు నిత్యం శు భ్రం చేసి కాలువలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. కాలువ ల్లో పూడికతీత పనులు చేస్తానే వెంటనే దుర్వాసన దోమల ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లి పూడిక వెంటనే తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు.

# శాకాంబరి అలకారంలో వాసవి మాత



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్‌లో వెలిసిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆల యంలో ఆషాడ మాసం మూడవ శుక్రవా రం సందర్భంగా మండల పురోహితులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ ఉదయం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పంచామృత అభిషేకాలు నిర్వ హించి అలంకరించడం జరిగింది. అనం తరం సాయంకాలం అమ్మవారి శాల అధ్య క్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు నేతృ త్వంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఉత్సవ మూర్తికి వివిధ రకాల కూరగాయలతో నూ తన వస్త్రాలతో శాఖాంబరి అలంకార వేషధారిణిగా అత్యంత శోభాయమా నంగా తీర్చిదిద్ది భక్తులకు కనువిందు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు, గ్రామస్తులు అమ్మవారి శాలకు తరలివచ్చి తనివి తీర అమ్మవారిని తిలకించి అర్చకులు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా అమ్మవారి సంకీర్తనలతో మారుమ్రోగింది.

# ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే కందిపప్పు, బియ్యం అమ్మకాలు చేపట్టాలి




కడప అగ్రికల్చర్, మేజర్‌న్యూస్ : సరసమైన ధరలకు నాణ్యమైన సరు కులు వినియోదారులకు ఇవ్వాలని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అర్జున్ రావు, తూనికలు కొలతల శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ఎం వి. రమేష్ కుమార్ రెడ్డి పలు మార్కెట్లను తనిఖీ చేశారు. కడప నగరంలో ని మోర్ మార్కెట్లో ప్రభు త్వ ఆదేశాల మేరకు బియ్యం ,కందిపప్పు నాణ్యతను పరిశీలించారు. ప్రభు త్వం నిర్దేశించిన ధరలకు నాణ్యమైన నిత్యవసర వస్తువులను వినియోగ దారులకు అందించాలని వారు కోరారు. కడప రైతు బజారుతో పాటు మోర్ మార్కెట్, రిలయన్స్ మార్ట్, స్పెన్సర్,విశాల్ మార్ట్‌లలో కందిపప్పును 160 రూపా యలకు, సోనా మసూర బియ్యాన్ని కేజీ 48 రూపాయలకు అమ్మాలని వారు వ్యాపారస్తులకు సూచించారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని వారు కోరారు. మోర్ మార్కెట్లో అమ్ముతున్న కందిపప్పు బియ్యం నాణ్యతను టెక్నికల్ అసిస్టెంట్ సాహితి పరీక్షించారు. వారితోపాటు జిల్లా డిసిఐసి కన్వీనర్ సిపి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుడే ఫిర్యాదుదారుడైతే?!



మదనపల్లె : అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు దగ్ధం కావడంతో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు ఇక్కడే మకాం వేసి దర్యాప్తు చేస్తున్నారు.రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా గత నాలుగు రోజులుగా ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు.ఇక్కడే కబ్జాదారులకు అవకాశం లభించింది.స్మశానాలు సైతం కబ్జా చేయాలని అర్జీలు పెట్టుకొని మీడియా ముందుకు వచ్చే సంఘటనలు జరుగుతున్నాయి.ఇలాంటి వాటి పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.మదనపల్లె మండలం సీటీఎం పంచాయతీ సమీపంలోని కొత్తవారిపల్లె పంచాయతీ రెవెన్యూకు చెందిన 810 సర్వేనెంబరులో 0.99 సెంట్లు భూమి ఉంది.ఆ ప్రక్కనే చెరువు పోరంబోకు స్థలం ఉంది.అక్కడ గత 100 ఏళ్లుగా స్మశానంగా సీటీఎం క్రాస్ రోడ్డు,కొత్తపేట ప్రజలు వాడుకుంటున్నారు.60 ఏళ్ల క్రితం వేసిన సమాధులు కూడా ఉన్నాయి.అయితే ఈ మధ్యకాలంలో అల్లాడి ఏసువర్ధన్ అనే ప్రభుత్వ ఉద్యోగి తన కుమార్తె స్థలంలోకి ప్రవేశించడానికి అడ్డుకుంటున్నారని అధికారులు,స్థానిక ఎమ్మెల్యేకి ఫిర్యాదులు ఇవ్వడం ప్రారంభించాడు.1993,1980,2000 సంవత్సరాలలో

## స్మశానంపై కన్నేసిన పెద్దలు

మృతిచెందిన వారి సమాధులు అక్కడ ఉంటే ఇప్పుడు అక్కడ స్మశానంగా మారుస్తున్నారని అక్కడి సర్పంచ్ భర్త అక్కులప్ప,మరో సర్పంచ్ మహేష్ బాబులపై ఆరోపణలు చేస్తున్నట్లు తెలుస్తోంది.వాళ్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాబట్టి వారిపై ఆరోపిస్తూ ఆ స్మశాన స్థలంను కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.దీనిపై అధికారులు పూర్తిస్థాయి విచారణ చేస్తే నిజాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

### రెడ్డిస్వామి కన్నుపడింది : శ్రీనివాసులు



సీటీఎంకు చెందిన జెడ్పిటిసి మాజీ సభ్యురాలి కుమారుడు డి.రెడ్డి రాం ప్రసాద్అనే రెడ్డి స్వామి, వేమన్న పథకం ప్రకారం ఏసువర్ధన్తో చేతులు కలిపి వెనుక నుండి కథ నడిసిప్తున్నాడని కొత్తపేటకు చెందిన దళిత సంఘం నాయకులు ఎస్.శ్రీని వాసులు, రెడ్డి బాలాజీ, కళ్యాణ్ బలిజ, కాపు సంఘం నాయకులు డి.ఈశ్వరయ్య, కె.యుగంధర్ పేర్కొన్నారు. వైసీపీ నాయకులపై ఫిర్యాదు చేస్తే అధికారులు తమకు సహకరిస్తారని ఆరోపణలు చేస్తూ స్మశానంను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. తమ స్మశానం కబ్జాకు ప్రయత్నిస్తున్న రెడ్డి స్వామి, ఏసువర్ధన్, వేమన్న మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, భూకబ్జా కేసులు పెట్టాలని దళిత సంఘం నాయకుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిసోడియా



**కడప కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్ పి సిసోడియా వైఎస్ఆర్ జిల్లా స్టాంప్స్, రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం అన్నమయ్య జిల్లాలో పర్య టన ముగించుకుని.. విజయవాడ వెళుతూ.. మార్గమధ్యంలో కడపలోని స్టాంప్స్, రిజిస్ట్రేషన్ జిల్లా కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన పలు రకాల ఫైళ్లను కలెక్టర్, జేసీలతో కలిసి సిసోడియా క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడా సమస్యలు రాకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వర్తించాలాని రిజిస్ట్రార్కు సూచించారు. కార్యక్రమంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ జిల్లా అధికారి పివిఎన్ బాబు, అర్బన్శాఖ సబ్ రిజిస్ట్రార్లు వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిలు పాల్గొ న్నారు. అంతకుముందు కడప కలెక్టరేట్లో సిసోడియాకు కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ తో కలిసి జిల్లాలో పరిస్థిలను అడిగి తెలుసుకున్నారు.

# కొత్త సినిమాకు క్లాప్ కొట్టిన రవితేజ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: మినీ టీవి క్రియేషన్స్ ఎస్.జే. ట్యూన్స్ ప్రొడక్షన్లో మొదలైన నా లవర్ పేరు సిరి అనే కొత్త సినిమాకు తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి అజ్జుగట్టు రవితేజ రెడ్డి క్లాప్ కొట్టి ప్రారంభించారు. శుక్రవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ కార్యక్రమం జరిగింది. టిడిపి యువనేత సానే రాహుల్ కెమెరా ఆన్ చేసి సినిమాను ప్రారంభించారు. అనంతరం చిత్ర దర్శకుడు పగడాల సిద్ధు మాట్లాడుతూ కథ అద్భుతంగా ఉంటుందని, అందరికీ నచ్చుతుం దన్నారు. హీరో ఆర్య బన్నీ, హీరోయిన్గా తేజస్విని నటించనున్నట్లు వెల్లడించారు. శేఖర్ సలాది సహాయ దర్శకత్వం వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి వచ్చి క్లాప్ కొట్టిన రవితేజ రెడ్డి, మిత్రులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె టిడిపి మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, టిడిపి నాయకులు దక్కారమేష్, జబివుల్లా, గండిదేవస్థానం మాజీచైర్మన్ వెంకట స్వామి, సోముదశరథ, రాజారమేష్, దేవరగుట్టపల్లి యువత పాల్గొన్నారు.

## ఏళ్లు గడుస్తున్నా

# మరమ్మత్తుకు నోచని బోరు

### పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోని వైనం





చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ తాగునీటిపైన సమస్యల తలెత్తినచో త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులతో పాటు జిల్లా స్థాయి అధికారులు పదేపదే ఆదేశించారు. అయినా అధికారులు కానీ, సంబంధిత సిబ్బంది గానీ తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్న ఆలోచన కూడా రాలేదు. వివరాల్లోకెళ్తే నగరపాలక పరిధిలోని 16వ డివిజన్లోని రామ చంద్రయ్య కాలనీలో ఏళ్లు గడుస్తున్నప్పటికీ మరమ్మతులకు నోచుకోలేదు. ఈ విషయమై సంబం ధించ నగరపాలక అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. తాగునీటి బోరును త్వరితగతిన గతిన మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుకున్న పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. ఈ ప్రాంతంలో కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్య ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానిక ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్యపై పలుమార్లు నగరపాలక అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా నగరపాలక కమిషనర్ చొరవతీసుకొని బోరుమోటర్ను రిపేర్ చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

#### ఇంతకాలం టిడిపి వారు అని రిపేర్ చేయలేదు



గత ఐదు సంవత్సరాలుగా తాము టిడిపి వారమని కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. మా బోర్లో తాగునీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ రిపేర్ కారణంగా ఆ బోర్ మోటార్ నిర్లక్ష్యంగానే ఉంది ప్రస్తుతం కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా నగరపాలక కమిషనర్ చొరవ తీసుకొని బోరుమోటర్ను రిపేర్ చేయించవలసినదిగా కోరుతున్నాను. - జోగినేని చంద్రకుమార్ రామచంద్రయ్య కాలనీ.

#### తాగునీటి సమస్య పరిష్కరించాలి



గత కొన్నాళ్లుగా మా కాలనీలో తాగునీటి సమస్య అధికంగా ఉన్నది. చిన్న రిపేర్ల కారణంగా బోరు మోటర్ను నిర్లక్ష్యంగా వది లేశారు. ఏళ్ల తరబడి రిపేర్లు చేయకపోతే ఉన్న బోర్ పంపు కూడా పాడైపోతుంది. అధికారులు మాకాలనీలోని బోరుమోటర్ రిపేర్ చేయవలసిందిగా కోరుతున్నాను

- లక్ష్మీబాయి రామచంద్రయ్య కాలనీ

# వేరుశనగలో మేలైన సాగుపద్ధతులపై రైతులకు శిక్షణ

### మదనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మదనపల్లి మండలం, కోళ్లబైలు పంచాయతీ, మేకలవారి పల్లి గ్రామంలో జిఏపీ పొలంబడి కార్యక్రమం వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో మదనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్ వ్యవసాయఅధికారి నాగప్రసాద్ ఆధ్వర్యం లో ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం రైతులకు వేరుశనగ పంటలో మేలైన సాగు పద్ధతులు గురించి, పంటకాలం మొత్తంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నా రు. పంటకాలం పూర్తయిన తర్వాత శిక్షణలో పాల్గొన్న రైతులందరికీ వారి పొలాలకు సంబంధించి ఇండిగాప్ సర్టిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ ధ్రువీకరణ పొందిన ఉత్పత్తులను ఏపీ మాస్ ఎన్జీవో నిర్వహిస్తున్న మర్యాద రామన్నపట్నం ఎఫ్పిసి లిమిటెడ్ అనే ఎఫ్పిఓ ద్వారా మంచి ధరలకు సేకరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పొలం బడిలో శిక్షణ పొందుతున్న రైతులకు ఎఫ్ఈఓ సంస్థకు మధ్య అవగాహన ఒప్పందం కూడా చేసుకోవడం జరుగుతుంది. ఇందులో భాగంగా విత్తనం నుండి పంటనూర్పిడి వరకు కూడా రైతులకు శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శేఖర్, పృథ్వీరాజ్, సాయి చంద్రమౌళి, మర్యాద రామన్నపట్నం ఎఫ్పిఓ ప్రతినిధులు వాసుదేవరెడ్డి, అమరేంద్ర పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులలో జనసేనకు 30 శాతం కేటాయించడం పై హర్షం



కాశినాయన మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియమించే నామినేటెడ్ పదవుల్లో టిడిపికి 60 శాతం జనసేనకు 30 శాతం బిజెపికి 10 శాతం పదవుల కేటాయింపు జరుగుతుందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు జనసేన పార్టీ కార్యకర్తల టెలి కాన్ఫిరన్స్‌లో తెలపడం జరిగింది జనసేన కాశినాయన మండల అధ్యక్షుడు ఖలీల్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్,రేషన్ షాపులలో కూడా జనసేనాకు 30 శాతం కేటాయింపు జరుగుతాయని నాగబాబు తెలిపారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కోసం కష్టపడిన ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తకి న్యాయం చేయాలని పాటుపడడం సంతోషంగా ఉందని తెలిపారు.

## శ్రీ సాయిలో ఆధ్యాత్మిక ప్రవచన సదస్సు




రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు చిన్మయ మిషన్, కడప ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫర్మింగ్ ఇండియన్స్ టు ట్రాన్స్ఫర్మింగ్ ఇండియా అనే అంశంపైఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రవచనకర్తగా చిన్మయ మిషన్ ప్రెసిడెంట్ తురియానంద సరస్వతి హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవజన్మను ఆధ్యాత్మిక చింతనలో సార్థకత చేసుకోవాలన్నారు. ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, నేటి సమాజంలో మనుషుల మధ్య అప్యాయతలు సన్నగిల్లుతున్నాయని, సాటి మనుషులను ప్రేమించలేని స్థితిలో మనిషి మనుగడ సాగిస్తుండడం వల్లే నేరాల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ఎంతోమంది భారతీయుల మేధావితనం, త్యాగ కృషి వరుల వలన భారతదేశం అన్ని విధాల అభివృద్ధి దిశలో పయనిస్తున్నదని వివరించారు. అన్ని మతాల కలయికే విశ్వమతం అని, భారతదేశం ప్రపంచానికే ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతుందని అభిప్రాయపడ్డారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్యసిద్ధితో, విశాల దృక్పథం కలిగి భక్తి విశ్వాసంతో చేసే ప్రతి పనిలో పరమాత్ముడు కొలువై ఉంటాడని తెలియజేశారు. చిత్తశుద్ధితో మానవుడు ప్రయత్నిస్తే జీవన మనుగడలో ఎదుర్కొనే అనేక సమస్యలు తొలగిపోతాయని, తాము ఆచరించి, ఫలాలను సమాజానికి అందిస్తే సమ సమాజం మరింత చైతన్యవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, రాయచోటి చిన్మయ మిషన్ సేవకురాలు సృజన, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మగవారిని తొలగించాలన్న నిర్ణయం సరైనది కాదు

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆడవారి స్కూల్స్ నందు పని చేస్తున్న మగ వారిని తొలగించాలన్న నిర్ణయం సరికాదని ఈ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించికోవాలి. ఆప్కోస్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు డిమాండ్ నాయకులు చేశారు. వారు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆడవారి స్కూల్స్ నందు పని చేస్తున్న వారు రాష్ట్రవ్యాప్తంగా అమ్మాయి స్కూల్స్ నందు పని చేస్తున్నా టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగస్తులను తొలగించాలి అనే విధానాన్ని వెనక్కు తీసుకోవాలని ఆప్కోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, కార్యదర్శి రవిప్రకాష్‌లు పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ సర్క్యులర్ 2023 951/2023. 22.07.2024 వెంటనే రద్దు చేసి ఉద్యోగస్తులకు న్యాయం చేకూర్చాలని లేని పక్షంలో దశల వారిగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చెప్పడం ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు చంద్రారెడ్డి, రిమ్స్ నాయకులు పవన్, దస్తగిరి పాల్గొని మద్దతు తెలపడం జరిగినది.

## సబ్ కలెక్టర్ కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు

మొదటిపేజీ తరువాయి

అన్ని కోణాల్లోనూ దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో గత మూడేళ్ల కాలంలో భూ సమస్యలపై ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాద్ఇతులు, భూములు కోల్పోయిన వారు, మరే ఇతర కారణాల వల్ల భూ వివాదాల్లో తల మునకులై ఇబ్బందులు పడుతున్న వారు తమ అర్జీలను సమర్పించాల్సిందిగా రెవెన్యూ శాఖ పిలుపునిచ్చింది. ఈ పిలుపు అందుకున్న వందల మంది బాధితులు గురువారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి పోటెత్తారు. సరిగ్గా నాలుగు గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయం గేట్లు తెరవడంతో ఒక్కసారిగా లోపలికి పరుగులు పెట్టారు. ఇదే సమయంలో జోరువాన కురవడంతో అర్జీదారులు వెనుకడుగు వేయలేదు. తమకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో వర్షంలో సైతం తమ సమస్యలను పెద్ద అధికారికి విన్నవించుకోవడానికి పోటీపడ్డారు. అర్జీ దారులను ఏమాత్రం నిరా శపరచకుండా సిసోడియా సైతం బయటకు వచ్చి జోరు వానలోనూ అర్జీ దారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రతీ అర్జీలోను ఫోన్ నెంబర్ రాసి అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు అర్జీదాంలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా నలిగిపోతున్నాం, ఇప్పటికైనా మా సమస్యకు పరిష్కారం దొరుకుందని ఆశగా ఉన్నామని ఎంతో ఆశగా చెప్పడం వారి ఆవేదనను తెలియజేస్తోంది.

**కొన్న భూమిలో అరచకాలు సృష్టిస్తున్నారు**

సిటియం వద్ద 810 సర్వే నెంబర్ లో ఎకరా పొలాన్ని కొన్నాము. కొన్నప్పటి నుంచి వైసీపి సర్పంచ్ లు ఆక్రమించుకునేందుకు లక్షల ఖర్చు పెట్టి వేసిన ఫెన్సింగ్ ను కూల్చేశారు. మా స్థలాన్ని శ్మశాన వాటికగా మార్చేసి అందులో చనిపోయిన వారిని పూడ్చి పెడ్తారు. వైసిపీ నాయకుల అరచకాలకు అధికారులు వంత పాడారు. ఇప్పుడైనా న్యాయం జరుగుతుందని వచ్చాను

**-యేసువర్ధన్, మదనపల్లె**

**డీకేటి భూమిని ఆక్రమించారు**

మా నాన్న మల్లప్పకు వలసపల్లి వద్ద 1986లో 2.73 ఎకరాల వ్యవసాయ భూమిని ప్రభుత్వం డీకేటీ పట్టా వచ్చింది. అందులో వ్యవసాయం చేసుకుంటూ జీవనం చేస్తున్నాము. నేను వికలాంగుడిని. అయితే ఆర్నెల్ల క్రితం వైసీపీ నాయకుడు రైస్ మిల్ మాధవరెడ్డి మా భూమికి కంచె వేసి అందులోనికి రానివ్వకుండా భయభ్రాంతులనకు గురి చేస్తున్నాడు. నాకు న్యాయం జరుగుతుందని వచ్చాను

**-భాస్కర్, వలసపల్లి**

**సెంటున్నర స్థలాన్ని వదల్లేదు**

నాకు 2014 లో జన్మభూమి ప్రోగ్రామ్ లో ఇంటి నిర్మాణం కోసం సెంటున్నర స్థలాన్ని ఇచ్చారు. ఆ స్థలంలో ఇల్లు కట్టుకోనివ్వకుండా వైసీపీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అధికారుల ద్వారా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాడు. నా ఇంటిని పడేసేందుకు వచ్చిన అధికారులను అడ్డుకున్నందుకు నాపై అక్రమం గా మూడు కేసులు పెట్టారు. ఇప్పటికైనా న్యాయం జరుగుతుందని ఆశగా వచ్చాను.

**- సునీత, ములకలచెరువు**

## వికలాంగులు భేషరతుగా క్షమాపణలు చెప్పాలి



బద్వేలు, మేజర్‌న్యూస్ : బద్వేల్ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ తెలంగాణ ఐఏఎస్ అధికారి అయిన ఫైనాన్స్ కమిషనర్ స్మిత సబర్వాల్ మాట్లాడుతూ వికలాంగులకు రిజర్వేషన్లు అవసరమా ఒక వికలాంగుడు పైలెట్ అయితే ఆ ఎయిర్ లైన్స్ సంస్థ ఒప్పుకుంటుందా? అలాగే ఒక దివ్యాంగుడు డాక్టర్ అయితే వైద్యం చేయించుకోవడానికి ముందుకొస్తారా?సివిల్‌లో సెలెక్ట్ అయినటువంటి దివ్యాంగులు ఏ పని చేయగలుగుతారా? అనేటువంటి వ్యాఖ్యలు చేయడం జరిగిందని ఆ వ్యాఖ్యలు వికలాంగుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయి వీటిని వెంటనే ఆమె బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత స్థాయి ఐఏఎస్ అధికారి వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడటం క్షమించరాన్ని నేరం అన్నారు. అనేకమంది దివ్యాంగులు ఈరోజు ఉన్నత స్థాయిలో ఉన్నారు దేశం గర్వించదగ్గ పద్మవిభిషణ్ భారతరత్నాలు పొందినటువంటి వాళ్ళు కూడా వికలాంగులు ఉన్నారన్నారు. ఈ వ్యాఖ్యలు అందరి మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం ఒక అధికారికి ఇది సరైనటువంటి విధానం కాదు వెంటనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆ వ్యాఖ్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఏరియా అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, గౌరవ సలహాదారులు గంగనపల్లి మురళి, కోశాధికారి మునీంద్ర సభ్యులు గద్దం దేవా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి




రాయచోటి, మేజర్‌న్యూస్: మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని బోధన చేయడం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమవుతాయని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "శిక్షా సప్తాహ్ " వారోత్సవాలలో భాగంగా సాంకేతిక నైపుణ్యాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ సాధనాలను ఉపయోగించి ఉపాధ్యాయులు బోధన చేయడం వల్ల విద్యార్థుల్లో పఠనం పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక తెలుగుదేశం నాయకులు, మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలను సాధించాలన్నారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్టూడెంట్ కిట్‌లో భాగంగా ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా 50 చెత్త బుట్టలను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రవిశంకర్, విజయ సారధి రెడ్డి, మహబూబ్ బాషా, ఉమాదేవి, జోసెఫ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా చర్యల ఆంక్షలను కఠినతరం చేయాలి

### కలెక్టర్ లోతేటి శివశంకర్



కడప క్రైమ్ మేజర్ న్యూస్ :ప్రజల ప్రాణ భద్రత కోసం.. చేపడుతున్న రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని గ్రీవిన్స్ సెల్ హాలులో జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ శివశంకర్ తోపాటు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్, కమిటీ మెంబర్ కన్వీనర్ డిటీసీ మీరా ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడ జరుగుతోందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను కఠినతరం చేయాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవిస్తే సహించేదిలేదని... సంబందిత ఇంజనీరింగ్ , ఎన్ఫోర్స్ మెంట్ అధికారులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరాలను ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్ల సౌకర్యార్థం అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడం, బస్సులు ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, కూడా విసి వై. ఓ. నందన్, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఇ. ప్రభాకర్ రెడ్డి, ఎన్ హెచ్ఏఐ పీడి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యాల నడుమ చిట్వేలిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లాలోనే ముఖ్యమైన పాఠశాల గా ప్రసిద్ధి పొంది ఒకప్పుడు ఉషాదేవి హెడ్మాస్టర్ గా ఉన్న సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబోధన గాని క్రమ శిక్షణ నైతిక విలువలతో పాటు అద్భుతమైన రీతిలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు పొందిన పాఠశాల నేడు అక్కడ పరిస్థితులు చూస్తే విద్యార్థులు తల్లిదండ్రులకు భయాందోళన కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అక్కడ పని చేసే ఉపాధ్యాయుల విద్యా బోధన పట్ల సాక్షాత్తు విద్యా కమిటీ సమావేశంలో అసంతృప్తి వ్యక్తం చేసిన విద్యా కమిటీ సభ్యులు ప్రధానోపాధ్యాయుల తక్షణమే వారి పైన చర్యలు తీసుకుని సరైన విధంగా నడుచుకునేటట్లు చేస్తానని చెప్పారని ఆయన మాటలకు మాత్రమే పరిమితం అవుతున్నారని పనులు అక్కడ జరగడం లేదని ఫలితం శూన్యమని ఉపాధ్యాయులపై పూర్తిస్థాయిలో ఆజమాయిషి లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ నెంబర్లకు భారీ స్థాయిలో మెటీరియల్ పంపడం జిరాక్స్ చేపించుకోండి చెప్పడం కొంతమంది పేదవారి పిల్లలకు ఇది చాలా ఇబ్బందిగా ఉందని మధ్యాహ్న భోజన సమయంలో కూడా విద్యార్థులను సరైన విధంగా క్రమశిక్షణ కల్పించడం లేదని అక్కడ ఉపాధ్యాయుల పూర్తిగా విఫలమయ్యారని విద్యార్థుల తలిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు క్లాస్ రూమ్ లో కూడా 60 మంది పైగా విద్యార్థులు ఉన్నప్పటికీ ఫ్యాన్లు సరిగా లేక వారి అవస్థలు చాలా దారుణంగా ఉన్నాయి అక్కడక్కడ విద్యుత్ వైర్లు కూడా వేలాడుతుండడంతో ప్రమాదం పొంచి ఉంది వీటన్నింటి పైన ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఎన్ని రకాలుగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నప్పటికీ అక్కడ ఉండే వంటశాల పరిస్థితి మాత్రం మారదు 1400 మంది విద్యార్థులకు భోజన వసతి కల్పించే వంటశాల పరిస్థితి మార్చలేనటువంటి అధికారులు తమ పిల్లలు కూడా ఇలాంటి పరిస్థితులలో ఇలాంటి పాఠశాలలో చదివితే వారికి తెలుస్తుందని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు ఇంతమంది విద్యార్థులు ఉన్నప్పటికీ మరుగుదొడ్ల సౌకర్యాలు కూడా చాలా తక్కువ స్థాయిలో ఉండడంతో ఆరుబయట మలవిసర్జన చేస్తుండడం తీవ్ర విమర్శలు వస్తున్నాయి విద్యార్థులు కూడా 9 గంటలకు రావాల్సిన వారు 11 గంటలకు కొంతమంది వస్తున్నారు విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచవలసిన ఉపాధ్యాయులు ఎందుకు చొరవ చూపడం లేదని విమర్శలు ఉన్నాయి ఏది ఏమైనప్పటికీ తిరిగి పునర్వైభవం పాఠశాలకు రావడానికి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ప్రయత్నం చేయాలని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు

## ఉల్లి తోటలు పరిశీలించిన శాస్త్రవేతలు



తొండూరు, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం తొండూరు మండల పరిధిలోని బూచుపల్లి భద్రంపల్లి గ్రామాల్లో శుక్రవారం డాక్టర్ వైయస్సార్ ఉధ్యాన విశ్వ విద్యాలయం నుంచి ప్రధాన శాస్త్రవేత ఠాగూర్ నాయక్,జిల్లా ఉద్యనా అధికారి సుభాషిణి గ్రామంల్లోని ఉల్లి పంటలను పరిశీలించార్ను గత నెలలో కొన్ని ప్రయివేట్ కంపెనీ నుంచి తెచ్చుకున్న ఉల్లి విత్తనాలు నకిలీవని తెలండంతో శాస్త్రవేతలు పరిశీలించార్ను వారి వద్దన్నా శాంపిల్ విత్తనాలు తీసుకోని ల్యాబ్ లో పరీక్షించిస్తేమన్నారు. రైతులు కూడా సాధ్యమైనంత మేరకు ఉల్లి విత్తనాలని ఎత్తు మడులు చేసుకొని ఉల్లి పంట ఏర్పాటు చేయనుకోవాలని శాస్త్రవేతలు తెలిపారు,అధికారులు సిఫారసుల మేరకు తెలిపిన ఎరువులు వేసుకోవాలని అన్నార్ను కార్యక్రమంలో ఉద్యన వ్యవసాయ శాఖ అధికారి మల్లేశ్వర రెడ్డి తొండూరు వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి తదితరులు రైతులు పాల్గొన్నారు.

## బద్వేల్ పట్టణంలో బీసీ భవన నిర్మాణం చేయాలి



బద్వేల్ మేజర్‌న్యూస్: శుక్రవారం బద్వేల్ పట్టణంలోని సక్సెస్ కంప్యూటర్స్ కార్యాలయంలో జరిగిన బీసీ కులాల ఐక్యవేదిక సమావేశంలో బద్వేల్ పట్టణంలో బీసీలు సమావేశములో చిన్న చిన్న శుభకార్యములు ఏర్పాటు చేసుకొనుటకు అనువైన ప్రభుత్వం స్థలం ఎకరం కేటాయించి భవన నిర్మాణం చేయాలని యు.వెంకటరమణ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ బద్వేల్ గురుమూర్తి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు నేటికీ సమావేశములు ఏర్పాటు చేసుకొనుటకు బద్వేలు పట్టణంలో బీసీ భవనం లేకపోవడం బీసీల దురదృష్టకరమన్నారు. గత వైయస్సార్ ప్రభుత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులను అనేక సార్లు కలిసి వినతి పత్రాలు సమర్పించిన బీసీల పట్ల చిత్తశుద్ధి కనపరచలేదని కనీసం ప్రభుత్వ స్థలం కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల ఐకమత్యం చైతన్యం, అభివృద్ధి కొరకు బి.సి కమ్యూనిటీ భవనాలు నిర్మాణం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. యన్.బాలచెన్నయ్య యాదవ్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బి.సి సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుత తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ, టిడిపి యువ నాయకులు బద్వేలు సమన్వయ కర్త కె.రితీష్ రెడ్డి ఆశీస్సులతో బద్వేల్ పట్టణంలో బీసీ భవన నిర్మాణం త్వరలో జరుగుతుందని అన్నారు. బి.సి లకు అన్ని రంగాల్లో తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు న్యాయం చేస్తారని విశ్వాసం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి బి.సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలవలి వేణుగోపాల్,యం.కె.బియన్ ఆర్ సాగర్ అఖిల భారతీయ మరాఠా పరిషత్ జాతీయ అధ్యక్షులు,వంశరాజుల సంక్షేమ సంఘం నాయకులు కత్తి బ్రహ్మయ్య, పద్మశాలి సంఘం నాయకులు కె.శింగరయ్య, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు టి.రామసుబ్బయ్య, వడ్డెర సంఘం నాయకులు వేముల రామయ్య,రజక సంఘం నాయకులు వి.వెంకటరమణ,పూలే ఆశయ సాధన సమితి నాయకులు బి.సి బాలయ్య,యాదవ సంఘం నాయకులు తంగా బాలరాజు యాదవ్,వాల్మీకి సంక్షేమ సంఘ నాయకులు నల్లబోతుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలో ప్రస్తుతం వస్తున్న సీజనల్ వ్యాధుల కారణంగా దోమల నివారణ వాటి ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి, అవగాహన కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి, డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా మలేరియా, డెంగ్యూ, వ్యాధుల నియంత్రణ అధికారి, సబ్ యూనిట్ ఆఫీసర్, నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల లోని రకాలు అవి కుట్టడం వల్ల వల్ల వచ్చే రోగాల గురించి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే వాంతులు విరోచనాలు రాకుండా( డయేరియా )నివారణకు కావలసిన చర్యలను కూడా తీసుకోవాలని తెలిపారు. అనంతరం డాక్టర్ శైలజ, మాట్లాడుతూ కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డయేరియా, సీజనల్ వ్యాధులు, రాకుండా 64 రకాల తో కూడిన పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ఈ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. దోమల ద్వారా చికెన్ గున్యా, డెంగ్యూ, లాంటి ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా తగు నివారణ చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్రా, ప్రభావతి, సిహెచ్ఓ దుర్గ, ఎం పి హెచ్ ఈ ఓ, ఖాదర్ బాషా, ఏఎన్ఎం, అరుణ కుమారి. ఆశ వర్కర్లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు ఘన సన్మానం



రాయచోటి, మేజర్‌న్యూస్: కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు నివాసంలో శుక్రవారం నాడు మాజీ సైనికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో సైనికుల త్యాగ ఫలితంగా కార్గిల్ దివాస్ దినోత్సవం సైనికులను స్మరించుకోవడం బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేశారు.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సుబేదార్, బసి రెడ్డి, విశ్రాంత సైనిక సంఘం అధ్యక్షులు బాలాజీ, చలపతి ఎస్ చలపతి, శేఖర్ నాయుడు, నరసింహారెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు మాట్లాడుతూ1999 కార్గిల్ యుద్ధ సమయంలో భారత సైనికులు ప్రదర్శించిన, ధైర్య సాహసాలు తెగువ భారతదేశ రక్షణలో కీలకంగా మారాయన్నారు. నాటి సైనికుల అసమాన త్యాగాలు మనకు నిత్యము స్ఫూర్తిదాయకం నాడు అమరులైన సైనికులను మనము నిత్యము ప్రేరకంగా తీసుకోవాలన్నారు. కార్గిల్ లాంటి విపత్కర పరిస్థితుల్లో, తక్కువ సమయంలో స్పందించి వీరోచిత పోరాట పటిమను పరిచిన ప్రతి ,ఒక్క సైనికునికి తలవంచి, జాతీయాత్తు నమస్కరిస్తుందన్నారు. ఈ కార్గిల్ విజయ్ దివస్, భారత దేశ వీర సైనికుల,పోరాటపటమును ప్రపంచానికి భారతదేశ సత్తాను చూపేలా చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి రూరల్ కన్వీనర్ నందగోపాల్, ప్రధాన కార్యదర్శి ధనుంజయ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మండల ప్రధాన కార్యదర్శి యోగాంజులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

### కలెక్టర్‌కు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్ వినతి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ :జిల్లా రిజిస్టార్ కార్యాలయాన్ని తక్షణం నిర్మించి ప్రజలకు అంకితం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి. వేణుగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బుద్ధ టౌన్షిప్ లో ఉన్నజిల్లా రిజిస్టర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ సందర్శించిన సందర్భంగా వారిని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా గుంటి. వేణుగోపాల్ మాట్లాడుతూ 1864 సంవత్సరంలో బ్రిటిష్ వారు నిర్మించిన రిజిస్ట్రేషన్ జిల్లా కార్యాలయం 2001 వ సంవత్సరములో వచ్చిన వరదలకు కార్యాలయంలో రికార్డులు తడిచిపోతున్నాయని బిల్డింగ్ పూర్తిగా డ్యామేజ్ అయినదని మార్చాలని అప్పటి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పాత రిమ్స్‌లోకి కార్యాలయాన్ని మార్చడం జరిగిందని అన్నారు. పాత రిమ్స్ కార్యాలయము డ్యామేజ్ అయినదని 2021 సంవత్సరంలో కడప శివారులో ఉన్న బుద్ధ టౌన్షిప్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ లోనికి బాడుగకు మార్చడం జరిగిందని అన్నారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి సొంత భవనం కేటాయించాలని అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుపోవటం జరిగిందని ఫలితం శూన్యం అని అన్నారు. ప్రజల ఆస్తులను భద్రపరిచే రిజిస్ట్రేషన్ శాఖకు సొంత భవనం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. సంవత్సరానికే 500 కోట్ల రూపాయలు సంపాదించి పెట్టే రిజిస్ట్రేషన్ శాఖకు సొంత భవనం తక్షణం నిధులు కేటాయించి నిర్మించాలని అన్నారు. పాత రిమ్స్ ఆవరణంలో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి జిల్లా కలెక్టర్ 15 సెంట్లు జాగాను కేటాయించటం జరిగిందని తక్షణం రిజిస్ట్రేషన్ కార్యాలయ నిర్మాణ పనులు చేపట్టాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో దస్తావేజు లేఖరుల వృత్తి పరిరక్షణ సమితి కడప నగర అధ్యక్షులు యు. సంజీవరాయుడు, నాయకులు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

### పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని వినతి



కమలాపురం మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబును కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణచైతన్య రెడ్డి కలిశారు. ఈ మేరకు అమరావతిలో సీఎంతో సమావేశం అయ్యారు. నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు. హైవే పై నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణం. ఇంకా చేయవలసిన అభివృద్ధి పనులపై సీఎం చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లారని పార్టీ వర్గాలు తెలిపాయి. కమలాపురం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యేలా చూస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తామని చెప్పారు. కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

# పెట్రోల్, డీజల్ పై వ్యాట్ శాతం తగ్గించాలి

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పెట్రోల్, డీజల్ పై వ్యాట్ శాతం తగ్గించాలని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజల్ ధరలు ఇతర రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కువ గా ఉండడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న వ్యాట్, అదనపు వ్యాట్, రోడ్డు సెస్సు అందుకు కారణమన్నారు. పెట్రోల్, డీజల్ ధరలు ఆకా శాన్ని అంటిన కారణంగా వాహన దారులు ఆర్థికంగా ఇబ్బంది పడుతు న్నారన్నారు. పెట్రోల్, డీజల్ పై ఉన్న 5 శాతం వ్యాట్ తగ్గించి, అదనపు వ్యాట్ రద్దు చేయాలని కోరారు. అలాగే రోడ్డు సెస్సు ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

# నాకు న్యాయం చేయండి




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : తనకు న్యాయం జరిపించాలని అన్నదానం లత అనే మహిళ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ గ్రామంలో నివాసం ఉంటున్న తనకు 2005లో మురళీకృష్ణ అనే వ్యక్తితో వివాహం జరిగిందని, అనంతరం వివిధ కారణాల వల్ల వివాహ బంధం రద్దయిందని, 2020వ సంవత్సరంలో స్థానిక ఖాదరాబాద్ గ్రామ వాలంటీర్‌గా పనిచేస్తున్న వ్యక్తితో పరిచయం ఏర్పడిందని, అతను తనను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి సహజీవనం చేసి 2021 సంవత్సరంలో పెళ్లి చేసుకోమని అడిగినందుకు తనపై దాడి చేసి, చంపడానికి ప్రయత్నించాడని శరీర భాగాలలోని కళ్ళు, పళ్లు, తలలో తీవ్ర గాయాలయ్యాయని, అనేక శస్త్ర చికిత్సల అనంతరం ఇప్పుడు కూడా తనకు మరో మూడు ఆపరేషన్లు చేయవలసిన అవసరం ఉందని డాక్టర్లు చెప్పినట్లు, ఆ వాలంటీర్ గతంలో తన దగ్గర తీసుకున్న డబ్బులు దాదాపు నాలుగు లక్షల ఎనభై వేల రూపాయలు తిరిగి చెల్లించాలని కోరగా వాలంటీర్ నిరాకరించాడని, గతి లేని పరిస్థితులలో తాను రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కు ఫిర్యాదు చేశానని, అయితే ఒక ప్రైవేట్ లాయర్ దగ్గరికి తనను పంపి కేసు బలంగా లేకుండా కేసు తీవ్రత తెలియకుండా కేసు రాసిన క్రమంలో తనకు న్యాయం జరగటం లేదని వాపోయింది. తనకు న్యాయం జరగని పక్షంలో ఆత్మహత్య కైనా సిద్ధమని అది కూడా పోలీసుల సమక్షంలో చేసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నమ్మ, నరసింహులు, రాయలసీమ పరిరక్షణ సమితి కన్వీనర్ ములపాకు ప్రతాపరెడ్డి, తీట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి

### జూనియర్ కళాశాలల ఆర్జేడి రవి



వేంపల్లె, మేజర్‌న్యూస్ : ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వేంపల్లె ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఆర్జేడి రవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉర్దూ జూనియర్ కాలేజీ నందు ఆర్జేడి, ప్రిన్సిపాల్ రవి తన రూ. 35 వేలు సొంత ఖర్చులతో ఉచితంగా యూనిఫాం దుస్తులను 125 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉర్దూ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఉచితంగా యూనిఫాంతో పాటు నోటు పుస్తకాలు కూడా పంపిణీ చేసినట్లు చెప్పారు. విద్యార్థులు సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నూతనంగా నిర్మించిన కళాశాల కార్పొరేట్ కళాశాల కంటే అద్భుతంగా ఉందన్నారు. వేంపల్లెలో ఉన్న ఉర్దూ జూనియర్ కళాశాల మాదిరిగా జిల్లాలోనే ఏ కళాశాల లేదన్నారు. ఉర్దూ కళాశాలలో మంచి నాణ్యత గల విద్యను అందించేందుకు అధ్యాపకులు ఉన్నారని, విద్యార్థులు కూడా అధ్యాపకులు చెప్పిన విషయాలను తరగతి గదిలోనే ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిలో క్రమశిక్షణ ఉంటేనే ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. కళాశాలకు కూడా మంచి పేరు తెచ్చే విధంగా విద్యార్థులు నడుచుకోవాలని కోరారు. అనంతరం ఆర్జేడి, కళాశాల ప్రిన్సిపాల్ రవి, ఆర్ఐఓ వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాం, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణాల్ని కాపాడుతుంది

### స్వచ్ఛంద సేవా సంస్థలు, నెహ్రూ యువ కేంద్రం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: రక్తం యొక్క ఆవశ్యకతను మరియు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల ప్రభావం వలన రక్తం కొరతను దృష్టిలో ఉంచుకొని రక్త వారోత్సవాలు అనే కార్యక్రమం చేయడం ఎంతో గొప్ప విషయం అని ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ సుపెరింటెంట్ ఆఫ్ పోలీస్ మురళీధర్ అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు నెహ్రూ యువ కేంద్రం సంయుక్తా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త వారోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు స్థానిక ప్రొద్దుటూరు టిడిపి కళ్యాణమండపం నందు వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రక్తం సరైన సమయానికి అందగా చాలామంది మృత్యు బాట పడుతున్నారని అలాంటి సంఘటనను నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ రక్తదానంకై నడుంబించాలన్నారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్రం డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ మణికంఠ మాట్లాడుతూ వాతావరణ ప్రభావం వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ఇలా వ్యాధులు వల్ల చాలామందికి రక్తం అవసరం పడుతుందని 18 ఏళ్ళు నిండిన యువతి యువకులు రక్తదానం కై ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా విచ్చేసిన టీటీడీ ఎక్స్ బోర్డు మెంబర్ చిప్పగిరి వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఖచ్చితంగ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ అపోహలని పోగొట్టుకొని రక్తదానం చేస్తే ప్రాణదాతలుగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు శూలం లక్ష్మీదేవి, ప్రసాద్, మదర్ తెరిసా సేవా సమితి చైర్మన్ విజయ్ కుమార్, జే.బీ.వీ.ఎస్. వ్యవస్థాపకుడు అశోక్, ఎస్.సి.టి. చైర్మన్ సురేంద్ర, నెల్సన్, రక్తదాతలు 30 మంది స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : ఈనెల 28వ తేదీ ఆదివారం జమ్మల మడుగు పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల రిపబ్లిక్ నందు దేవగుడి శం కర్ రెడ్డి సుబ్బరామిరెడ్డి ట్రస్టు ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తు న్నట్లు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు తెలు గుదేశం పార్టీ ఇన్‌చార్జ్ భూపేష్ రెడ్డిలు పేర్కొన్నారు. కావున జమ్మల మడుగు నియోజక వర్గంలోని ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరం నందు క్యాన్సర్, గుండె, బీపీ, షుగర్ కీళ్లు, మరియు ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వ్యాధులతో బాధపడుతున్న వారికి, ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్నవారికి అనుభవం ఉన్న వైద్య నిపుణులతో చికిత్స శిబిరం నిర్వహించబడునని ప్రతి ఒక్కరూ ఈ శిబిరంలో పాల్గొని మెరుగైన సేవలు పొందాలని వారు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 02:30 గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# విశ్వ విద్యాలయ వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఇన్‌చార్జి వీసీ



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యా లయానికి అనుబం ధంగా నిర్వహిస్తున్న విశ్వవిద్యాల య వసతి గృహాన్ని,3డీ ల్యాబ్ ను ఏఎఫ్ఏయూ ఇంచార్జి వైస్ చాన్సలర్ ఆచార్య జీ విశ్వనాథ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారంను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం అందుతున్న స్థితిగతులపై వివరాలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ఆచార్య జీ.విశ్వనాథ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన భోజనం అందించడంతో పాటు పరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయాలని ఆదేశించారు. వంట చేయడంలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వంటశాల, స్టోర్ రూం తదితర గదులను పరిశీలించి పలు సూచ నలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, హాస్టల్ వార్డెన్ విద్యానంద్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతున్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# కనీస వేతనాలివ్వాలి : సిఐటియు



పోరుమామిళ్లలోని అంబేద్కర్ భవనం నందు స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ అసంఘటిత కార్మికులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వర్కర్‌కు కనీసవేతనాలు కల్పించాలని ఈ కొత్త ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం కార్మికుల పైన రాజకీయ ఒత్తిడిని తీసుకొని రాకూడదని వారన్నారు. ఈరోజు రాష్ట్రంలో స్టీమర్కర్లు ప్రభుత్వమునకు అనుసందానంగా ఎంతో ప్రాముఖ్యతగా శ్రమించి పనిచేస్తున్నారని వారికి కనీస వేతనాలు కల్పించాలని వారన్నారు. 42 రోజులుగా అంగన్వాడీల ఉద్యమం శ్రీకారం చుట్టి తమ సమస్యలు పరిష్కరించమని కోరినా గత ప్రభుత్వం చేయలేదని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వెంటనే కనీస వేతనాలు పెంచాలని వారన్నారు. ఆశావర్కర్లకు పని భారం పెంచి భయభ్రాంతులకు చేయడం ఏమిటనీ వారన్నారు. వారికి కనీస వేతనాలు వెంటనే పెంచాలని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటోకార్మికు లకు సంక్షేమ నిధి బోర్డు ఏర్పాటు చేయాలని వారన్నారు. అసంఘటిత కార్మికులైన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ బీమా పెంచాలని వారన్నారు. స్వచ్ఛ భారత్, గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి పెండింగ్‌లో వున్న వేతానాలను ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ అన్నారు.

# జి.ఓ.నెం 217 రద్దు హర్షణీయం




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : జి.ఓ.నెం. 217 రద్దు చేస్తామని కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో, అసెంబ్లీలో మత్స్యశాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రకటన చేయడం రాష్ట్ర మత్స్యకారులకు తీపికబురని ఉమ్మడి చిత్తూరు జిల్లా మత్స్య కారు జె.ఎ.సి కన్వీనర్ మడితం రమణ,ఉమ్మడి జిల్లా మత్స్యకార సొసైటీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి కృష్ణమూర్తి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.శుక్రవారం దీనిపై స్థానిక ప్రెస్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మత్స్యకారులకు ఉరితాడు గా మారే 217 జి.ఓను ప్రవేశపెట్టిందని, దీని వల్ల మత్స్యకారులకు నష్టం జరుగిందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు,లోకేష్,పవన్ కళ్యాణ్ మన ప్రభుత్వం వచ్చిన వెంటనే జి.ఓ రద్దు చేస్తామని చెప్పిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం గురువారం క్యాబినెట్లో అసెంబ్లీలో ప్రకటన చేసి ఆమోదించినట్లుగా ప్రకటన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జి.వో రద్దు వల్ల మాకు 3325 చిన్నతరహా సాగునీటి చెరువులు, 23,920 పంచాయతీ చెరువులు 118,రిజర్వాయర్లు సొసైటీలకే దక్కుతాయిన్నారు.దీంతో రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు ఎంతో సంతోషంగా జీవిస్తారని, అందుకు మా మత్స్యకారులు తరపున కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటూ 2029లో ప్రభుత్వాన్ని మళ్ళీ గెలిపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మురళి మోహన్, శ్రీనివాసులు, వెంకటేష్, వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున, హరిలు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



గోపవరం మేజర్ న్యూస్ గోపవరం మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ గారు మాట్లాడుతూ గోపవరం మండల పరిధిలోని బేతాయపల్లి బె డుసుపల్లి గోపవరం మరియు మడకలవారిపల్లి గ్రామ పొలాలలో వందలాది ఎకరాలు భూ కబ్జాదారులు కబ్జా చేసి కంచలు వేసుకుని చెట్లు నాటుకొని కోట్లాది రూపాయలు అమ్ముకుంటున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న గోపవరం రెవెన్యూ అధికారులు. మరి పేదవాడు రెండు సెట్ల స్థలంలో గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ బేతాయపల్లి విఆర్ఓ వెంకటేశ్వర్లు ఆగమేగలపై గుడిసె వాసుల దగ్గరికి వెల్లి గుడిశలు తొలగించి గుడిసెలకు అగ్గిపెట్టి వారి పైన అక్రమ కేసులు బరాయించడం సిగ్గుచేటు అన్నారు కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పీ వీ రమణ ప డిగే వెంకటరమణ బద్వేల్ రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్ గూడూరు పెంచలయ్య విజయమ్మ వెంకటేష్ వెంకటయ్య నవీన్ ఓబులమ్మ సలోమీ కుమారి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



అట్లూరు, మేజర్ న్యూస్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాపించే అవకాశం ఉన్నందున డిపిఓ ప్రభాకర్ రెడ్డి, డిఎల్ పిఓ రమణారెడ్డి లు శుక్రవారం అట్లూరు మండలంలోని కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్ ,డెంగ్యూ ,చికెన్ గున్యా లాంటి వ్యాధులతో పాటు విష జ్వరాలు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంటుందని తెలిపారు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని కోరారు ఆరోగ్యం కాపాడుకోడానికి కాచివడ పోసిన నీటిని తీసు కోవడం మంచిదని సూచించారు దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవా లని వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేయాలి పిహెచ్‌సిలో సీజనల్ వ్యాధులకు మందులు అందు బాటులో ఉంటాయని చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరమని కార్యక్రమంలో ఏవో భాస్కర్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు

# ఝురికోన ప్రాజెక్టును సందర్శించిన సుగవాసి బాలసుబ్రమణ్యం



సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం సంబేపల్లి మండల సరిహద్దుల్లో నెలకొల్పిన జరికోన ప్రాజెక్టుని రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రమణ్యం సందర్శించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరికోన ప్రాజెక్టుకు గేట్లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని దీనివల్ల సుండుపల్లి బహుదానది పరివాహక ప్రాంతమంతా సస్యశ్యామలవుతుందని తెలిపారు. ఈ గేట్స్‌కీ కావలసిన కార్యకలాపాల కోసం కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం ఇరిగేషన్ ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు పనులు వేగవం తంగా ప్రారంభించాలని తెలియజేశారు. కార్యక్రమంలో సుండుపల్లి మండల టిడిపి -జనసేన -బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

### సీఐ చాంద్ బాషా



వేంపల్లె మేజర్ న్యూస్: బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వేంపల్లె సీఐ చాంద్‌బాషా హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పులివెందుల, కడప రోడ్డు ప్రాంతాల్లో మద్యం సేవిస్తున్న 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం స్టేషన్‌కు తరలించి, వారిపై కేసులు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# మహిళపై పైశాచిక దాడి



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్: మహిళపై ప్రత్యర్థులు పైశాచిక దాడికి పాల్పడ్డ ఘటన మదనపల్లె మండలంలో శుక్రవారం జరిగింది. బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు.. మండలంలోని వేంపల్లి దళితవాడకు చెందిన రవి గ్రామంలో నిర్వహించ తలపెట్టిన అమ్మవారి ప్రత్యేక పూజలు గురించి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి రాత్రి చెప్పి వచ్చాడు. తమకు సమాచారం ఇవ్వలేదని ఆక్రయించిన రమణ, నల్లప్ప, రెడ్డి శేఖర్ రవణమ్మ తదితరులు రవిని దూషించి దాడికి పాల్పడ్డారు. భర్త నా కొడు తుండగా అడ్డుకున్న రామలక్ష్మిని మూకుమ్మడిగా వారు చితకబాది పైశాచిక దాడికి పాల్పడ్డారు ప్రత్యర్థుల దాడిలో గాయపడిన బాధితురాలని కుటుంబీ కులు వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పింది. బాధితుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

# మహిళా ఉద్యోగుల లైంగిక వేధింపులపై పోస్ చట్టం



అట్లూరు, మేజర్ న్యూస్: మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న కార్యాలయాల్లో లైంగిక వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేకంగా పోస్ చట్టాన్ని ఏర్పా టు చేసినట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సాధికార జిల్లా అధికారి సిడిపిఓ ఎం శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం అట్లూరు స్థానిక స్త్రీ శక్తి భవన్ లో నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ ఎం శ్రీదేవి మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల రక్షణ కోసం పోస్ చట్టం యాక్ట్ 2013 ను ప్రభుత్వ, ప్రైవేటు ఇతర సంస్థల లలో పనిచేసే వారి కోసం సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన పదిమందికి పైగా ఉద్యోగులు కలిగిన సంస్థలు అన్నీ కూడా ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఫిర్యాదులు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి సంవత్సరం కమిటీ వార్షిక నివేదికను కంప్లైంట్స్ కమిటీకి నివేదించాలని ఈ కమిటీ మూడు సంవత్సరాల కాల పరిధితో పనిచేస్తుందని అలాగే చిన్న పిల్లల రక్షణకై 1098, మహిళల సమస్యల కోసం 181, 112 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చునని తెలియజేశారు. వేధింపులకు గురైన మహిళలు మండల స్థాయిలో తహసీల్దారుకు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో అమానుల్లా, వైద్యాధికారి హామీదా బేగం, ఏవో భాస్కర్ బాబు, ఎంఈఓ విలియం రాజు, ఎస్సై కేసీ రాజు, ఏపీవో జై చంద్ర, ఏపీఎం సురేష్ , సిహెచ్ఓ మురళి, సూపర్వైజర్ విజయమ్మ, రెవెన్యూ ఆర్ఐ కరీముల్లా, ప్రభుత్వ ,ప్రైవేటు స్కూల్స్ హెడ్మాస్టర్లు, పంచాయతీ సెక్రెటరీలు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులపై అవగహన కల్పించాలి

### డిప్యూటీ డియంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రమేష్‌బాబు



మదనపల్లె మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పంచాలని డిప్యూటీ డియంఅండ్ హెచ్ఓ డాక్టర్ రమేష్ బాబు తెలిపారు. పట్టణంలోని దొంతివీధి ఆరోగ్య ఉపకేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో డిప్యూటీ డిఎమ్ అండ్‌హెచ్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో ఆయా సచివాలయల పరిధిలో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలం దరికి అవగహన కల్పించాలన్నారు. జ్వర పీడితు లను గుర్తిస్తూ, వారికి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్సలు అందించాలని, ప్రస్తుత వర్షా కాల సీజన్ లో ప్రజలు అందరు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. కాంచిన వేడి నీటిని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తినేవిధంగా అవగహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సచివాలయం పరిధిలో ప్రతి ఇల్లు తిరిగి మురికి కుంటల్లో బ్లీచింగ్ పౌడర్‌చల్లి , వేస్ట్ ఆయిల్ బాల్స్ ను వేపించాలని, జ్వరాలు ప్రబల కుండా తగు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో దొంతి వీధి మెడికల్ ఆఫీసర్ డా.సాల్మన్ , జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రణీత్ సూపర్ వైజర్ మహి, ప్రభాకర్, లెప్రసి అధి కారి వేణుగోపాల్, షమా, హెల్త్ సెక్రెటరీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

### డాక్టర్ జావలి ప్రసూన




కమలాపురం మేజర్ న్యూస్ మండల పరిధిలోని పెద్ద చెప్పలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగు నివారణ వారోత్సవాలు సందర్భంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జావలి ప్రసూన మాట్లాడుతూ పతి పతి శుక్రవారం ప్రజలందరూ తమ ఇంటి పరిషత్ ప్రాంతాలలో ఖాళీకొండలను ఇంట్లో ఉన్న నీళ్ళ బాణాలను తొట్లను దుమ్ములను క్లీన్ చేసి ఆరబెట్టాలన్నారు. దీనినే డ్రై డే అంటారని ప్రజలందరూ ఈ పద్ధతిని పాటించాలని ఆమె తెలిపారు. కీటక జనతా వ్యాధులు బంక విరోచనాలు రాకుండా జాగ్రత్తలు వహించాలని, మలేరియా, పైలేరియా, డెంగు చికెన్ గునియా ,మెదడువాపు వ్యాధి, జ్వరము లాంటి వ్యాధులు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అధికారి ఎంవీ ప్రసాద్, సూపర్వైజర్ విజయ కుమారి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

# నిర్మలమ్మ రాజధాని లేని రాష్ట్రం ఇప్పుడు గుర్తొచ్చిందా

## బడ్జెట్ సరే విభజన అంశాల మాటేమిటి



పులివెందుల, మేజర్‌న్యూస్ : బిజెపి పాలనలో ఆంధ్ర ప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలమ్మకు ఇప్పుడు గుర్తొచ్చిందా అని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రస్తావనను ఉటంకిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం రూ.15 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రకటించడానికి స్వాగతిస్తున్నామన్నారు. అయితే రూ. 15 వేల కోట్లు అప్పుగా ఇస్తారా లేక గ్రాంటుగా ఇస్తారా అన్న అంశంపై స్పష్టత లేదన్నారు. 2014 అలాగే 2019, తిరిగి 2024లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 లో టిడిపి అధికారం చేపట్టిందన్నారు. అప్పట్లో రాజధాని నిర్మాణం కోసం అమరావతిలో ప్రధాని మోదీ పిడికెడు మట్టి, ముంతెడు నీళ్లు తీసుకొచ్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న విషయాన్ని కిషోర్ గుర్తు చేశారు. ఈ పదేళ్ల బిజెపి పాలనలో అమరావతి రాజధాని నిర్మాణం ఏమైనట్లు అని ప్రశ్నించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారము అప్పటి యూపీఏ ప్రభుత్వం రూపొందించిన విభజన అంశాలలో ఏ ఒక్కటి కూడా ప్రస్తావించలేదని పేర్కొన్నారు. ఏది ఏమైనా ఏపీ రాజధాని నిర్మాణం కోసం రూ 15 వేల కోట్లు కేటాయించడం శుభ పరిణామమే అన్నారు. అయితే విభజన అంశాలు నెరవేర్చడంతోపాటు రాజధాని నిర్మాణం కోసం కేటాయించనున్న నిధు పై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఆ దిశగా కేంద్రం స్పందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అధికారులు రెవెన్యూ రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్ పి. సిసోడియా
## రెవెన్యూ అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి
## అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

మదనపల్లె మేజర్ న్యూస్ : రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని రెవెన్యూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్ పి.సిసోడియా అధికారులకు సూచించారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన సందర్భంగా మదనపల్లెకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్ పి. సిసోడియా, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, లతో కలిసి గురువారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలోని హెచ్ ఎన్ ఎస్ ఎస్ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై మూడు జిల్లాల ఆర్డీవోలు, తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి.సిసోడియా మాట్లాడుతూ... రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని ప్రతి సబ్జెక్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైందని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రెవెన్యూ రికార్డుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రాబోయే రోజులలో ఏ రకమైన అవకతవకలకు పాల్పడకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పక్కాగా రికార్డులు మెయింటినెన్స్ చేయాలన్నారు. 20 సంవత్సరాలు పూర్తి కాకముందే ఎక్కడ కూడా డి.పట్టా ఇవ్వకూడదని ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నట్లయితే సర్వే చేయించాలన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తు ఆన్లైన్ చేయడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు ప్రతి చిన్న విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి సమస్య పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ .ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ




అత్యంత కీలకమైందని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రెవెన్యూ అంశాలలో పూర్తి అవగాహన బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన ఇనాం భూముల రిజిస్ట్రేషన్లు, 22(ఎ) భూ సమస్యలు, 2020-23 సంవత్సరంలో జరిగిన పట్టా భూముల వివరాలు, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు కన్వర్షన్ చేయుట, చుక్కల భూముల సమస్యలు, అసైన్మెంట్ భూముల వివరాలు, తదితర అంశాలపై డివిజన్ల వారీగా ఆర్డీవోలు, తహసిల్దార్ లతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, జిల్లాల ఆర్డీవోలు, తహసీల్దారులు, ఆర్ ఐలు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దర్గా స్వామీజీ 94వ జయంతి ఉత్సవాలు



రామాపురం మేజర్‌న్యూస్: మండలంలోని నీలకంఠరావుపేట పంచాయితీ. సాయి నగర్ లో వెలసిన శ్రీ సమర్థ సద్గురు దర్గా స్వామీజీ 94వ జయంతి ఉత్సవాలు శుక్రవారం కేక్ కట్ చేసి స్వామీజీ భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలకు మండలం నుంచే కాకుండా జిల్లా స్థాయిలో భక్తులు హాజరై స్వామివారి సమాధికి విశేషంగా అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులు కు తీర్థ ప్రసాదాలు అన్నదాత కార్యక్రమాలు నిర్వహించారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదుకు విశేష స్పందన




పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈనెల 18 తేదీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల ఆదివారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు పులివెందుల జనసేన నాయకుడు ఆలూరు ముని జగదీష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రాజీవ్ డిష్ (రీడింగ్ రూమ్) సమీపంలో వేముల, లింగాల మండలాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జగదీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బడుగు, బలహీన వర్గాలలో, ప్రజల జీవితాలలో వెలుగు రావాలని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈనెల 18న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గంలో యువత నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. జనసేనలో సభ్యత్వ నమోదు అయినవారికి ప్రమాద బీమా ఐదు లక్షల తో పాటు, ఆరోగ్యరీత్యా 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. జనసేన అధినేత పిలుపుమేరకు సభ్యత్వ నమోదుకు ప్రజలు అధిక సంఖ్యలో రావడం విశేషం. శుక్రవారం లింగాల వేముల మండలాల ప్రజల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారంతో ముగియనుందని ప్రజలు శని ఆదివారాలలో మీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేసుకోవాలని జగదీష్ కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల జనసేన నాయకుడు వేలూరి మహేశ్వర్ రెడ్డి, కుల్లాయప్ప, వేముల మండలం శీలం దానమయ్య, ప్రసాదు, చిన్న, శ్రీనివాస్ రెడ్డి, సాయి కిరణ్, వినయ్‌లతోపాటు పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యల పై సానుకూలంగా స్పందించిన సిఎం చంద్రబాబు



కడప సిటీ, మేజర్‌న్యూస్: తమ పెన్షనర్ల సమస్యల పై ముఖ్య మంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆంధ్ర పెన్సనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బ రాయన్, ప్రధాన కార్యదర్శి పెద్దన్న గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునెయ్యలు అన్నారు శుక్రవారం నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు తాము గత 25 వతేదీ తమ పెన్సనర్స్ సమస్యల పై ముఖ్య మంత్రి చంద్రబాబు చాంబర్లో కలిసి వివరించామని చెప్పారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు తమకు సంబంధించిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ త్వరలో మంజూరు చేస్తామని, పెన్షనర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని తెలిపారు ఉద్యోగులకు, తమ పెన్సనర్స్ 1 వ తేదీనే జీతాలు ఇచ్చినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు అంతే కాకుండా తమకు సిఎంను కలవడానికి అప్పాయింట్ ఇప్పించిన విజయ వాడ కు చెందిన టి.జి జనార్ధన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులును కలిసిన సిద్ధవటం నేతలు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసులు యాదవ్ ను శుక్రవారం సిద్ధవటం మండల తెలుగు దేశం పార్టీ మాజీ జెడ్పీటీసీ సభ్యులు చలమయ్య యాదవ్, తెలుగు దేశం పార్టీ నేతగాలి సుబ్బయ్య మర్యాదపూర్వంగా కలిసి గ్రామ సమస్యలపై వినతిపత్రం సమర్పించామని జడ్పిటిసి సభ్యులు చలమయ్య యాదవ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా పార్టీ అధికారంలోకి వచ్చాక అగ్రనాయకత్వంతో మండల అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రం సమర్పించామని అన్నారు వైకాపా ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నేతలు చాలా ఇబ్బంది పడ్డారని అందరికీ న్యాయం చేయాలని కోరినట్లు తెలియజేశారు.

## వర్షం కోసం పత్తిరైతుల ఎదురు చూపు



తొండూరు, మేజర్‌న్యూస్ : వర్షాభావ పరిస్థితులతో తొండూరు మండలంలో పత్తి సాగుకు నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. గత నెల 25వ తేదీ నుంచి దుక్కుల్లో పత్తి విత్తనాలు విత్తుకున్నారు. అప్పటినుంచి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. వర్షాలు కురుస్తాయన్న నమ్మకంతో పాటు రోహిణి కార్తిలో పంటలను సాగుస్తే దిగుబడులు అధికంగా వస్తాయని రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. వర్షాలు లేకపోవడంతో పత్తి పంట నేలకే పరితమైంది భూమిపైకి వచ్చిన మొలకలు ఆరు బడుతున్నాయ్యి దీంతో వర్షాలు లేకపోవడంతో పంటను రేపోమాపో దున్నేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు.

